



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

శుక్రవారం,
డిసెంబరు 30, 2022

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-


## సిటీలో న్యూ ఇయర్ జోష్

ప్రత్యేక ఈవెంట్స్‌కు సిద్ధం అవుతున్న హోటళ్లు

ఆంక్షల కొరడాతో సిద్దంగా ఉన్న పోలీస్ శాఖ



2లో



2లో

## మహిళా సాధికారికతను ప్రోత్సహించే సమాజం రావాలి

అదే అభివృద్ధి చెందినదిగా ఉంటుంది

నారాయణమ్మ కాలేజీలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

## పోస్టింగుల్లో తెలంగాణకు తీవ్ర అన్యాయం

మూలాలున్న అధికారులు ఒక్కరూ లేరు

కల్వకుంట్ల రాజ్యంలో 'తెలంగాణం' మాయం

ట్విటర్‌లో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్

కేసీఆర్ రాజీనామా చేయాలి : నిరంజన్



2లో

# ఇన్‌చార్జి డీజీపీగా అంజనీకుమార్

**మొత్తం ఆరుగురు ఐపీఎస్‌ల బదిలీ**

ఏసీబీ డైరెక్టర్ జనరల్‌గా రవిగుప్తా

సీఐడీ అదనపు డీజీగా మహేశ్ భగవత్


రేపు మహేందర్‌రెడ్డి ఉద్యోగ విరమణ

హైదరాబాద్,డిసెంబర్29 రాష్ట్ర ఇంఛార్జ్ డీజీపీగా1990 బ్యాచ్‌కు చెందిన అంజనీకుమార్‌ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుత డీజీపీ మహేందర్ రెడ్డి పదవీకాలం డిసెంబర్ 31తో ముగియనుండటంతో ఏసీబీ డీజీగా ఉన్న అంజనీ కుమార్‌కు ఇంఛార్జ్ బాధ్యతలు అప్పగించింది. ఇక రాచకొండ పోలీసు కమిషనర్‌గా డీఎస్ చౌహాన్‌ను నియమించారు. రాచకొండ సీపీగా కొనసాగుతున్న మహేశ్ భగవత్‌ను సీఐడీ అడిషనల్ డీజీగా నియామకం అయ్యారు. ఏసీబీ డీజీగా రవి గుప్తా నియామకం కాగా, విజిలెన్స్ డీజీగా అదనపు బాధ్యతలు అప్పగించారు. హోంశాఖ ముఖ్య కార్యదర్శిగా డీజీగా జితేందర్, లా అండ్ ఆర్డర్ అదనపు డీజీగా సంజయ్ కుమార్ జైన్ నియామకం అయ్యారు. అంజనీకుమార్ బదిలీతో ఖాళీ అయిన ఏసీబీ డైరెక్టర్ జనరల్ పదవికి హోంశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగా ఉన్న 1990 బ్యాచ్‌కు చెందిన రవి గుప్తాను ఎంపిక చేసింది. దీంతో పాటు విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్‌మెంట్ డీజీగా అదనపు బాధ్యతలు అప్పగించింది. రవి గుప్తా ట్రాన్స్‌ఫర్‌తో ఖాళీ అయిన స్థానాన్ని అడిషనల్ డీజీపీ (లా అండ్ ఆర్డర్)గా ఉన్న 1992 బ్యాచ్‌కు చెందిన డాక్టర్ జితేంద్రను హోం శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగా నియమించింది. తదుపరి ఆదేశాలు వెలువడే వరకు ఆయన జైళ్ల శాఖ డైరెక్టర్ జనరల్‌గా అదనపు బాధ్యతలు నిర్వహించనున్నారు. రాచకొండ సీపీగా ఉన్న 1995 బ్యాచ్ కు చెందిన మహేశ్ భగవత్‌ను ప్రభుత్వం సీఐడీ అడిషనల్ డీజీపీగా నియమించింది. హైదరాబాద్ లా అండ్ ఆర్డర్ అడిషనల్ సీపీగా ఉన్న1997 బ్యాచ్‌కు చెందిన దేవంద్ర సింగ్ చౌహాన్‌ను రాచకొండ కమిషనర్‌గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. పీ అండ్ ఎల్ అడిషనల్ డీజీపీగా సేవలందిస్తున్న



1997 బ్యాచ్‌కు చెందిన సంజయ్ కుమార్ జైన్‌ను లా అండ్ ఆర్డర్ అడిషనల్ డీజీపీగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో పాటు ఆయనతు స్టేట్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ ఫైర్ సర్వీస్ డీజీగా అదనపు బాధ్యతలు అప్పగించింది.

## గ్రూప్-2 పోస్టులు 783 నోటిఫికేషన్ జారీ



126 ఎంపీడీవో, 95 నాయబ్ తహసీల్దార్ పోస్టులు

జనవరి 18 నుంచి ఫిబ్రవరి 16 వరకు దరఖాస్తులు

ఇప్పటికే గ్రూప్-1, గ్రూప్-4 ప్రకటనలు విడుదల

రెండు మూడు రోజుల్లో గ్రూప్-1 ప్రిలిమ్స్ ఫలితాలు

## 8 నెలల్లో ఎన్నికలు రావొచ్చు.. రెడీగా ఉండండి

బూత్ కమిటీల ఏర్పాటుపై ఫోకస్ పెట్టాలి

ఫామ్‌హౌజ్ కేసుపై సరైన సమయంలో సరైన విధంగా స్పందిస్తా : బీఎల్ సంతోష్




రాబోయే ఎనిమిది నెలల్లో ఎన్నికలు రావచ్చుని.. మిషన్ 90 పై ఫోకస్ చేయండంటూ బీజేపీ నేతలకు బీఎల్ సంతోష్ పిలుపునిచ్చారు. బూత్ కమిటీల ఏర్పాటుపై ఫోకస్ పెట్టాలని చెప్పారు. పార్టీ సంస్థాగత నిర్మాణం చేయాలన్నారు. ముఖ్యనేతలంతా నియోజకవర్గాల్లో పర్యటించి కార్నర్ మీటింగ్ పెట్టాలన్నారు. ప్రతి నియోజకవర్గంలో పార్టీ కార్యాలయాలు ప్రారంభించాలని చెప్పారు. వచ్చే మూడు నెలల్లోపు ఉద్యమ కార్యచరణ సిద్ధం చేసుకోవాలని సూచించారు. వారానికి ఓ సారి మండలం, 15 రోజులకోసారి జిల్లా, నెలకోసారి రాష్ట్ర స్థాయిలో సమావేశమై ఆందోళన కార్యక్రమాలకు రూపకల్పన చేయాలని బీఎల్ సంతోష్ స్పష్టం చేశారు. ముఖ్యంగా తెలంగాణలో ప్రజాసమస్యలపై పోరాటం చేయాలని బీఎల్ సంతోష్ అన్నారు. ఎన్నికల హామీలతో పాటు రాష్ట్రంలో ప్రజా సమస్యలు చాలా ఉన్నాయని.. వాటిని గుర్తించి ఆందోళన కార్యక్రమాలకు కార్యచరణ రూపొందించాలని ఆయన చెప్పారు. జనవరి16 నుంచి బండి సంజయ్ నియోజకవర్గాలకు వెళ్లనున్నారని తెలిపారు. ఫిబ్రవరిలో ప్రధాని మోడీ తెలంగాణకు రానున్నారని బీఎల్ సంతోష్ వెల్లడించారు. హైదరాబాద్,డిసెంబర్29:ఫామ్ హౌస్ కేసులో తనపై వచ్చిన ఆరోపణలపై బిజెపి జాతీయ సంస్థాగత ప్రధాన కార్యదర్శి బిఎస్ సంతోష్ స్పందించారు. తనపై వచ్చిన ఆరోపణలకు సరైన సమయంలో సరైన సమాధానం చెబుతానని అన్నారు. తాను ఎవరో తెలియకపోయినా.. తన పేరు మాత్రం ఇంటింటికి వెళ్లిందన్నారు. తెలంగాణలో తన పేరు పాపులర్ అయిపోయిందన్నారు. తెలంగాణ తల్లి పేరుతో గెలిచి.. ఆ తల్లి రొమ్మును గుద్దారంటూ బిఆర్ఎస్ నేతలను ఉద్దేశించి విమర్శించారు. తెలంగాణలో దుర్మార్గపు పాలనను పారద్రోలాలంటూ కార్యకర్తలకు సంతోష్ పిలుపునిచ్చారు. శామీర్‌పేటలో జరుగుతున్న బీజేపీ సమావేశాల్లో ఆయన పాల్గొన్నారు. బీజేపీ నేతలకు ఆయన దిశానిర్దేశం చేశారు. మరోవైపు

(మిగతా 2వ పేజీలో)




# గ్రూప్-2 పోస్టులు 783.. నోటిఫికేషన్ జారీ

### 126 ఎంపీడీవో, 95 నాయబ్ తహసీల్దార్ పోస్టులు
### జనవరి 18 నుంచి ఫిబ్రవరి 16 వరకు దరఖాస్తులు
### ఇప్పటికే గ్రూప్-1, గ్రూప్-4 ప్రకటనలు విడుదల
### రెండు మూడు రోజుల్లో గ్రూప్-1 ప్రిలిమ్స్ ఫలితాలు



హైదరాబాద్, డిసెంబర్ 29 : నిరుద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం మరో తీపికబురు అందించింది. వరుస ఉద్యోగాల ప్రకటనలతో రాష్ట్రంలో కొలువుల జాతర సాగుతుండగా, గురువారం 783 పోస్టులతో టీఎస్‌పీఎస్సీ గ్రూప్-2 నోటిఫికేషన్ జారీ చేసింది. ఇందులో అత్యధికంగా సాధారణ పరిపాలన విభాగంలో 165 ఏఎస్‌వో (అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్) పోస్టులను భర్తీ చేయనున్నట్టు ప్రకటించింది. ఆ తర్వాత 126 ఎంపీడీవో, 95 నాయబ్ తహసీల్దార్ ఉద్యోగాలు ఉన్నాయి. జనవరి 18 నుంచి ఫిబ్రవరి 16వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తులకు అవకాశం కల్పించింది. పూర్తి వివరాలకు https://www.tspsc.gov.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలని టీఎస్‌పీఎస్సీ కార్యదర్శి అనితా రామచంద్రన్ తెలిపారు. రాష్ట్రంలో 80,039 ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తామని అసెంబ్లీలో సీఎం కేసీఆర్ ప్రకటించిన నాటి నుంచి వరుసగా నోటిఫికేషన్లు జారీ అవుతూనే ఉన్నాయి. ఇప్పటికే గ్రూప్-1, గ్రూప్-4తోపాటు పోలీస్, అసిస్టెంట్ ఇంజినీర్, ఇతర విభాగాల్లో భర్తీకి ప్రకటనలు వెలువడ్డాయి. 503 గ్రూప్-1 ఉద్యోగాలకు ప్రిలిమినరీ పరీక్ష పూర్తి కాగా 2-3 రోజుల్లో ఫలితాలు ప్రకటించేందుకు టీఎస్‌పీఎస్సీ కసరత్తు చేస్తున్నది. దీంతోపాటు అత్యధికంగా 17,291 పోలీస్ ఉద్యోగాలకు సంబంధించిన ప్రక్రియ కొనసాగుతున్నది. ప్రస్తుతం దేహదారుఢ్య పరీక్షలు జరుగుతున్నాయి. అనతికాలంలోనే ప్రభుత్వం వేలాది ఉద్యోగాలకు ప్రకటనలు జారీ చేస్తుండటంతో నిరుద్యోగులు కొలువు సాధించేందుకు పుస్తకాలతో కుస్తీ పడుతున్నారు.

**పెరిగిన 120 పోస్టులు**

తొలుత గ్రూప్-2 కింద 663 పోస్టులు, గ్రూప్-3 కింద 1,373 పోస్టులను గుర్తిస్తూ ఆగస్టు 30న ప్రభుత్వం జీవో జారీ చేసింది. అయితే అప్పటికే గ్రూప్-2 పరిధిలో 16 రకాల సర్వీసు ఉద్యోగాలు ఉండగా, కొత్తగా మరో ఆరు క్యాటగిరీ పోస్టులను పెంచుతూ నవంబర్ 24న నిర్ణయం తీసుకొన్నది. కొత్తగా చేర్చిన క్యాటగిరీలో అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ (రాష్ట్ర ఎన్నికల కమిషన్), అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్(ఇతర విభాగాలు), జిల్లా ప్రొబేషనరీ అధికారులు(జువెనైల్), సహాయ బీసీ సంక్షేమాధికారులు, సహాయ గిరిజన సంక్షేమాధికారులు, సహాయ సాంఘిక సంక్షేమాధికారుల పోస్టులు ఉన్నాయి. ఈ పోస్టులకు వేర్వేరు పరీక్షలు నిర్వహించడం కన్నా ఒకే హోదా కలిగిన పోస్టులతో కలిపి నోటిఫికేషన్లు జారీ చేయాలని నిర్ణయించింది. దీంతో గ్రూప్-2లో మొత్తం 22 రకాల పోస్టులు చేరాయి. గతంలో అనుమతి ఇచ్చిన 663 పోస్టులకు 120 ఉద్యోగాలు కలిపి 783 పోస్టులతో గ్రూప్-2 నోటిఫికేషన్ జారీ చేసింది.

**నేటి నుంచి గ్రూప్-4 దరఖాస్తులు**

9,168 పోస్టులతో ఇప్పటికే టీఎస్‌పీఎస్సీ జారీ చేసిన గ్రూప్-4 ఉద్యోగాలకు శుక్రవారం నుంచి దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం అవుతుంది. వచ్చే నెల 19 సాయంత్రం 5 గంటల వరకు వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు.

# మహిళా సాధికారికతను ప్రోత్సహించే సమాజం రావాలి

### అదే అభివృద్ధి చెందినదిగా ఉంటుంది
### నారాయణమ్మ కాలేజీలో రాష్ట్రపతి ద్రౌపది ముర్మ



హైదరాబాద్,డిసెంబర్29: ప్రతిస్థాయిలోనూ మహిళా సాధికారికతను ప్రోత్సహించే సమాజం మాత్రమే అసలైన ఆధునిక, అభివృద్ధి చెందిన సమాజంగా భావించబడుతుందని రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్మ అన్నారు. జి నారాయణమ్మ ఇంజనీరింగ్ కాలేజీని రాష్ట్రపతి ద్రౌపది ముర్మ సందర్శించారు. కళాశాల రజతోత్సవం, భారతదేశ ఆజాదీ కా అమృత మహోత్సవ్ ను పురస్కరించుకొని విద్యార్థులను ఉద్దేశించి ద్రౌపది ముర్మ ప్రసంగించారు. తెలంగాణ గవర్నర్ డాక్టర్ తమిళిసై సౌందరరాజన్, కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి, జి. కిషన్ రెడ్డి, చైర్మన్ పి. సుబ్బారెడ్డి; జి. పుల్లారెడ్డి ఛారిటీస్ ట్రస్ట్ చైర్మన్ జి రాఘవరెడ్డి, జిఎన్ఐటిఎస్ వైస్ చైర్‌పర్సన్ శ్రీవిద్యా రెడ్డి, జిపిఆర్ ఛారిటీస్ ట్రస్ట్ ట్రస్టీ జి. ఏకాంబర రెడ్డి ,జిఎన్ఐటిఎస్ ప్రిన్సిపాల్ డా. రమేష్ రెడ్డి తదితరులు కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీ సుబ్బారెడ్డి మాట్లాడుతూ, సంవత్సరాల క్రితం ÷ఇఓ కోర్సులలోకి ఎక్కువ మంది మహిళలను తీసుకురావాలనే సమగ్ర దృక్పథంతో జి పుల్లారెడ్డి గారు తెలంగాణ, ఏపీ ప్రాంతంలో మొదటి మహిళా ఇంజనీరింగ్ కళాశాలను ప్రారంభించారు. రజతోత్సవ వార్షికోత్సవం సందర్భంగా ఇప్పుడు రాష్ట్రపతి ద్రౌపది ముర్మ గారికి ఆతిథ్యం ఇవ్వడం మాకు గర్వకారణం అన్నారు. ఎక్కువ మంది మహిళలు అభివృద్ధి చెందకుండా నిరోధించే అడ్డంకులను ఛేదించే విషయంలో మనందరి పాత్ర ఉంటుంది. మనమంతా మన వంతు కృషి చేసి, ప్రతి మహిళకు, అమ్మాయికి చరిత్ర సృష్టించే మంచి అవకాశం ఉందని భరోసా ఇద్దాం అని అన్నారు. శ్రీవిద్యా రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ, సమాజంలోని వివిధ వర్గాలలో నాయకత్వ స్థానాల్లో ఎక్కువ మంది మహిళలు ఉండేలా మనం కట్టుబడి ఉండాలి. ఉఓఐ÷ూలో 18,000 మంది జీఎన్ఐటీయన్లు చాలా పటిష్ఠమైన పూర్వ విద్యార్థుల నెట్‌వర్క్ ను కలిగి ఉన్నారు. వారు ఇప్పుడు పెద్ద కార్పొరేట్లు, పరిశోధన సంస్థలు, ప్రభుత్వ సంస్థలలో అత్యున్నత స్థానాల్లో ఉన్నారు. వివిధ రంగాల్లో ప్రముఖ నిపుణులుగా ఉన్నారు. ప్రతిభావంతులైన రీసెర్చ్ ఫ్యాకల్టీ సభ్యులు,ప్రోగ్రామ్ డివైస్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ వంటి కార్యక్రమాల కింద భారత ప్రభుత్వ సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగంతో చురుకుగా కలసి పని చేస్తున్నారు. అటల్ ఇంక్యుబేషన్ సెంటర్ ని స్థాపించడానికి భారత ప్రభుత్వం అటల్ ఇన్నోవేషన్ మిషన్ కింద ఎంపిక చేయబడింది.

# యూజీసీ నెట్ పరీక్షకు షెడ్యూల్ విడుదల

### ఫిబ్రవరి 21 నుంచి మార్చి 10 వరకు పరీక్షలు



న్యూఢిల్లీ,డిసెంబర్29: యూజీసీ నెట్ పరీక్షకు షెడ్యూల్ విడుదలైంది. జూనియర్ రీసెర్చ్ ఫెలోషిప్, విశ్వవిద్యాలయాల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులకు పోటీ పడేందుకు ఉపయోగపడే ఈ పరీక్షను ఫిబ్రవరి 21 నుంచి మార్చి 10 వరకు నిర్వహించనున్నట్లు యూజీసీ ఛైర్మన్ మామిడాల జగదీష్ కుమార్ వెల్లడించారు. మొత్తం 83 సబ్జెక్టులకు నిర్వహించే కంప్యూటర్ ఆధారిత పరీక్ష నిర్వహణ బాధ్యతను జాతీయ పరీక్షల మండలికి అప్పగించినట్లు ఆయన తెలిపారు. ఈ పరీక్షకు డిసెంబర్ 29 నుంచి జనవరి 17 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరిస్తామన్నారు. ఈ పరీక్షలు 2023 జూన్ 1 నుంచి 10 రోజుల పాటు జరుగనున్నాయి. ఈ పరీక్ష తేదీలను యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) ఛైర్మన్ ఎం జగదీష్ కుమార్ గురువారం ప్రకటించారు. దేశంలోని అన్ని కేంద్రీయ విశ్వవిద్యాలయాల్లోని పీజీ కోర్సుల్లో ప్రవేశాల కోసం ఈ ఎంట్రెన్స్ టెస్ట్ దేశవ్యాప్తంగా నిర్వహిస్తారు. సెంట్రల్ యూనివర్శిటీల్లో పీజీ కోర్సుల్లో అడ్మిషన్ల కోసం కామన్ యూనివర్శిటీ ప్రవేశ పరీక్ష నిర్వహిస్తారు. ఈ పరీక్ష కోసం దరఖాస్తు ప్రక్రియ 2023 మార్చి నెల రెండో వారం నుంచి ప్రారంభమవుతుంది. కాగా, ఫలితాలను జూలై 1 న ప్రకటించేందుకు అధికారులు ప్లాన్ చేశారు. సెంట్రల్ కామన్ యూనివర్శిటీ ప్రవేశ పరీక్షను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నిర్వహి స్తున్నది. అభ్యర్థులు పరీక్షకు సంబంధించిన సమాచారం కోసం అధికారిక వెబ్‌సైట్‌లో సంప్రదించాలి. అస్సామీ, బెంగాలీ, ఇంగ్లిష్, గుజరాతీ, హిందీ, కన్నడ, మలయాళం, మరాఠీ, ఒరియా, పంజాబీ, తమిళం, తెలుగు, ఉర్దూ భాషల్లో ఈ ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నారు. ఈ పరీక్ష కోసం దేశవ్యాప్తంగా 1,000 పరీక్షా కేంద్రాలను సిద్ధం చేస్తున్నారు. 450-500 పరీక్షా కేంద్రాలను నిత్యం వాడేలా చర్యలు తీసుకుంటున్నారు. కాగా, తదుపరి సెషన్ నుంచి మరిన్ని ప్రైవేట్, ప్రభుత్వ, డీమ్డ్ విశ్వవిద్యాలయాలు ఈ ప్రవేశ పరీక్షలో పాల్గొంటాయని యూజీసీ విశ్వసిస్తున్నది.

# రిమోట్ ఇవిఎంలను ప్రవేశపెట్టిన ఇసి



### వలస ప్రజలు నేరుగా ఓటేసేలా సౌకర్యం
### కొత్త ఇవిఎంలపై 16న అఖిపక్షంలో వివరణ

న్యూఢిల్లీ,డిసెంబర్29 : ప్రోటోటైప్ రిమోట్ ఈవీఎంలను అభివృద్ధి చేసినట్లు కేంద్ర ఎన్నికల సంఘం గురువారం ప్రకటించింది. వలస ఓటర్లు రిమోట్ ఈవీఎంలతో తామున్న స్వంత ప్రదేశం నుంచే ఓటింగ్‌లో పాల్గొనే అవకాశం ఉంటుందని ఈసీఐ తెలిపింది. మల్టీ కాన్‌స్టిటుయెన్సీ రిమోట్ ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్ ద్వారా..ఒకే పోలింగ్ బూత్ నుంచి వివిధ నియోజకవర్గాలకు ఓట్లు వేసే సౌకర్యం ఉంటుంది. అయితే ఆర్‌వీఎం పనితీరును సమీక్షించేందుకు కేంద్ర ఎన్నికల సంఘం ప్రదర్శన ఇవ్వనున్నది. దీంతో స్వస్థలాలకు వెళ్లి ఓటు వేసేందుకు ఇబ్బందులుపడుతున్న వారికి ఎలక్షన్ కమిషన్ గుడ్ న్యూస్ చెప్పింది. ఈసీ కొత్తగా డెవలప్ చేసిన రిమోట్ ఓటింగ్ సిస్టమ్ ఉపయోగించి ఈ సమస్యకు చెక్ పెట్టేందుకు సిద్ధమైంది. ఆర్వీఎం ద్వారా ఉపాధి కోసం దేశంలోని వివిధ ప్రాంతాలకు వలస వెళ్లిన వారు తమ సొంత నియోజకవర్గాలకు వెళ్లకుండానే ఓటు వేసేలా ప్లాన్ చేస్తోంది. దీనికి సంబంధించి సాధ్యాసాధ్యాలను పరిశీలించింది. జనవరి 16న రాజకీయ పార్టీలకు డెమో ఇచ్చేందుకు ఈసీ సిద్ధమైంది. ఈ మేరకు అన్ని రాజకీయ పార్టీలు ఈ రిమోట్ వోటింగ్ మిషన్ డెమోకు హాజరుకావాలని ఆహ్వానం పంపింది. లీగల్, అడ్మినిస్ట్రేటివ్, టెక్నికల్ అంశాలను పరిగణలోకి తీసుకుని ఈ రిమోట్ ఓటింగ్ సిస్టమ్ అమలుపై ముందుకెళ్లాలని ఈసీ భావిస్తోంది. దేశంలోని చాలా మంది ఓటు వేసేందుకు సొంత నియోజకవర్గాలకు వెళ్లేందుకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీంతో చాలా మంది ఓటింగ్ కు దూరంగా ఉంటున్నారని కేంద్ర ఎన్నికల సంఘం గుర్తించింది. ఈ సమస్యలను అధిగమించేందుకు రిమోట్ ఓటింగ్ సిస్టమ్ ఆలోచన చేసి మెషిన్ ను డెవలప్ చేసింది. ఈ కొత్త ఓటింగ్ మిషన్ తో ఒక పోలింగ్ బూత్ నుంచి 72 వేర్వేరు నియోజకవర్గాలను కవర్ చేసేలా రూపొందించారు. రాజకీయ పార్టీల అంగీకారం తర్వాత ఈ ఇష్యూపై ఈసీ ముందుకెళ్లేందుకు అవకాశం ఉంటుంది. 2019 సార్వత్రిక ఎన్నికల్లో 67.4 శాతం ఓటింగ్ మాత్రమే నమోదైంది. అప్పట్లో దాదాపు 30 కోట్ల మంది ఓటర్లు ఓటింగ్ కు దూరంగా ఉన్నట్లు ఈసీ గుర్తించింది. వీరంతా బయటి ప్రాంతాల్లో స్థిరపడ్డ వారే అని, వీరు ఓటింగ్ లో పాల్గొనేలా ఈ రిమోట్ ఓటింగ్ మెషిన్ ను అభివృద్ధి చేసింది.

# పోస్టింగుల్లో తెలంగాణకు తీవ్ర అన్యాయం

### మూలాలున్న అధికారులు ఒక్కరూ లేరు
### కల్వకుంట్ల రాజ్యంలో 'తెలంగాణం' మాయం
### ట్విటర్‌లో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్
### కేసీఆర్ రాజీనామా చేయాలి : నిరంజన్



హైదరాబాద్, డిసెంబరు 29 : ఐపీఎసల పోస్టింగుల్లో తెలంగాణ అధికారులకు తీవ్ర అన్యాయం జరిగిందని టీపీసీసీ అధ్యక్షుడు ఎ.రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. డీజీపీతో సహా ఆరుగురు సీనియర్ ఐపీఎస్ అధికారులకు ప్రభుత్వం ఇచ్చిన కీలక పోస్టింగుల్లో తెలంగాణ మూలాలున్న అధికారులు ఒక్కరైనా లేకపోవడం గమనార్హమన్నారు. కల్వకుంట్ల రాజ్యంలో... నిన్న పార్టీలో.. నేడు పరిపాలనలో మాయమైపోయిన 'తెలంగాణం' అని రేవంత్‌రెడ్డి గురువారం ట్వీట్ చేశారు. ఎమ్మెల్యేల ఎర కేసులో తప్పిదానికి బాధ్యత వహిస్తూ సీఎం కేసిఆర్ తన పదవికి వెంటనే రాజీనామా చేయాలని టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షుడు జీ. నిరంజన్ డిమాండ్ చేశారు. గురువారం గాంధీ భవన్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ఎమ్మెల్యేల ఎర కేసులో హైకోర్టు పలు కీలకమైన అంశాలను వెల్లడించిందని, కేసులోని ఆధారాలు సీఎం కేసిఆర్ చేతికి ముందుగా ఎలా చేరాయన్న విషయం మిస్టరీగా ఉందని హైకోర్టు పేర్కొందన్నారు. ఈ నేపథ్యంలో కేసీఆర్ వెంటనే రాజీనామా చేసి, ఆ ఆధారాలు తనకు ఎలా చేరాయో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

**4న కాంగ్రెస్ కార్యకర్తలకు శిక్షణ తరగతులు**

ధరణి, భూ సమస్యలు, తదితర అంశాలపె సికింద్రాబాద్ బోయిన్‌పల్లి గాంధీ ఐడియాలజీ కేంద్రంలో కాంగ్రె స్ పార్టీ కార్యకర్తలకు జనవరి 4న శిక్షణ తరగతులు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా జీ. నిరంజన్‌కు ఎన్నికల కమిషన్ నియమ, నిబంధనలు అంశంపై, చామల కిరణ్‌కుమార్ రెడ్డికి మీడియా, సోషల్ మీడియా సమన్వయం అనే అంశంపై, హెచ్. వేణుగోపాల్ రావుకు ధరణి పోర్టల్‌పై నిపుణులతో సమన్వయం చేసే బాధ్యతలను రేవంత్‌రె డ్డి అప్పగించినట్లు టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ తెలిపారు.

# 8 నెలల్లో ఎన్నికలు రావొచ్చు.. రెడీగా ఉండండి

బలమైన ఆధారాలు లేకుండా ఆరోపణలు ఎలా చేస్తామని బీఆర్ఎస్ నేతలపై బీజేపీ మండిపడుతోంది. సమయం వచ్చినప్పుడు ఎవరు ఏంటో తెలుస్తుందన్నారు. త్వరలోనే ప్రజలకు కూడా నిజనిజాలు తెలుస్తాయని బీజేపీ నేతలు అన్నారు.

**బీఆర్ఎస్ టికెట్ పై పోటీ చేయడానికి**
**సొంత పార్టీ నేతలే సిద్ధంగా లేరు: బండి సంజయ్**

బీఆర్ఎస్ టికెట్ పై పోటీ చేయడానికి సొంత పార్టీ నేతలే సిద్ధంగా లేరని బీజేపీ చీఫ్ బండి సంజయ్ అన్నారు. కేసీఆర్ పార్టీలో తెలంగాణ లేదని... ఉద్యమం పేరుతో కేసీఆర్ కుటుంబం దోచుకుందని ఆయన ఆరోపించారు. దేశంలో ఎక్కడ ఎన్నికలు జరిగినా డబ్బులు పంపుతున్నాడని కేసీఆర్ పై విమర్శలు గుప్పించారు. ప్రజలు మార్పు కోరుకుంటున్నారని ఆయన అన్నారు. బీఆర్ఎస్?కు బీజేపీ మాత్రమే ప్రత్యామ్నాయం అని బండి పేర్కొన్నారు. ఫిబ్రవరిలో ప్రధాని మోడీని తెలంగాణకు ఆహ్వానించి బూత్ కమిటీ సమ్మేళనం నిర్వహిస్తున్నామని బండి సంజయ్ అన్నారు. బీఎల్ సంతోష్ హైదరాబాద్ రావటానికి ఎవరి పర్మిషన్ అవసరం లేదన్నారు. 90 అసెంబ్లీ సీట్లలో గెలుపే లక్ష్యంగా ముందుకు వెళుతున్నామని చెప్పారు. బీజేపీకి ప్రతి నియోజకవర్గాల్లో బలమైన అభ్యర్థులున్నారని అన్నారు. బీజేపీకి అభ్యర్థులు లేరనేది ఒక వర్గం ప్రచారం మాత్రమేనని కొట్టిపారేశారు. తెలంగాణలో నాలుగంచెల వ్యూహంతో ముందుకు వెళతామని బండి సంజయ్ స్పష్టం చేశారు.

# ఉజ్బెకిస్థాన్‌లో దారుణం

### భారత్ దగ్గు సరిప్‌కు 18మంది పిల్లలు బలి

న్యూఢిల్లీ,డిసెంబర్29: భారత్‌లో తయారు చేసిన దగ్గు సిరప్‌ను తాగిన 18 మంది పిల్లలు మరణించారని ఉజ్బెకిస్తాన్ ఆరోపించింది. ఈ దగ్గు మందులో ప్రమాదకరమైన పదార్థం ఉందని, తమ ల్యాబొరేటరీ పరీక్షల్లో తేలిందని చెప్పింది. పిల్లలు తీసుకున్న ఈ సిరప్ నోయిడాకు చెందిన మారియన్ బయోటెక్ తయారు చేసిన దగ్గు మందు డాక్ 1మాక్స్ గా నిర్ధారించిన ఉజ్బెకిస్తాన్.. అందులో విషపూరితమైన ఇథిలీన్ గ్లైకాల్ ఉన్నట్టు తెలిపింది. వైద్యుల ప్రిస్క్రిప్షన్ లేకుండా వారి తల్లిదండ్రులు, ఫార్మసిస్ట్‌ల సలహా మేరకు, పిల్లలకు ప్రామాణిక మోతాదు కంటే ఎక్కువ మొత్తంలో సిరప్‌ను పిల్లలకు అందించినట్లు కూడా పేర్కొంది. పిల్లలు, ఆసుపత్రిలో చేరే ముందు ఈ సిరప్‌ను 2-7 రోజుల పాటు ఇంట్లో 2.5 నుండి 5 ప మోతాదులో రోజుకు 3 నుండి 4 సార్లు తీసుకున్నట్లు వెల్లడించింది. కాగా ఇది ప్రామాణిక మోతాదు కంటే ఎక్కువని మంత్రిత్వ శాఖ తెలిపింది. జలుబు తగ్గేందుకు కూడా ఆ తల్లిదండ్రులు పిల్లలకు ఈ సిరప్‌ను తాగించారని చెప్పింది. డాక్-1 మ్యాక్స్ ట్యాబ్లెట్లు, సిరప్‌ను అమ్మకూడదని ఇప్పటికే ఉజ్బెకిస్థాన్ నిర్ణయించుకుంది. దీని అమలులో విఫలమైన ఏడుగురు ఉద్యోగులను కూడా విధుల నుంచి తొలగించినట్టు ఉజ్బెకిస్థాన్ ఆరోగ్య మంత్రిత్వ శాఖ ప్రకటించింది. కాగా ఈ ఘటనపై భారత్ విచారణ ప్రారంభించినట్టు తెలుస్తోంది. సెంట్రల్ డ్రగ్ స్టాండర్డ్ కంట్రోల్ ఆర్గనైజేషన్, ఉత్తర్ ప్రదేశ్ డ్రగ్స్ కంట్రోలింగ్, లైసెన్సింగ్ అథారిటీ విచారణ చేస్తోందని సమాచారం. పిల్లల మరణాలపై అంచనా రిపోర్టు కావాలని ఉజ్బెకిస్థాన్‌ను ఆ సంస్థలు కోరాయి. భారత్ లో తయారైన సిరప్ తాగి వేరే దేశాల్లో పిల్లలు మరణించడం ఈ ఏడాది ఇది రెండోసారి కావడం అందర్నీ ఆందోళనకు గురిచేస్తోంది. హర్యానాకు చెందిన మైడెన్ ఫార్మాసూటికల్స్ తయారు చేసిన దగ్గు సిరప్ తాగిన తర్వాత ఆఫ్రికన్ దేశమైన గాంబియాలో 70 మంది పిల్లలు చనిపోయిన ఘటన అక్టోబర్‌లో జరిగింది.

# యుద్ధ విమానాల ట్రయల్ రన్ విజయవంతం

అమరావతి,డిసెంబర్29: అత్యవసర సమయాల్లో విమానాలు దిగేందుకు వీలుగా జాయతీ రహదారిపై నిర్మించిన రన్‌వేపై గురువారం పలు విమానాలు సురక్షితంగా దిగాయి. ఈ మేరకు బాపట్ల జిల్లా రేణింగవరం-కొరిశపాడు మధ్య నాలుగు కిలోమీటర్ల రన్‌వేపై కార్గో, ఫైటర్ జెట్ విమానాలు ల్యాండింగ్ ట్రయల్ రన్‌ను విజయవంతం నిర్వహించారు. ముఖ్యంగా 16వ నెంబర్ జాతీయ రహదారిపై అత్యవసర సమయాల్లో విమానాలు దిగేందుకు వీలుగా ఇప్పటికే ఏపీలోని రెండు ప్రాంతాల్లో రన్‌వేలు నిర్మించారు. వరదలు, భూకంపాలు, ప్రకృతి విపత్తులతో పాటు అత్యవసర పరిస్థితుల్లో యుద్ధ విమానాలు సైతం క్షేమంగా నేలపైకి దిగడానికి వీలుగా రన్‌వేలను ఏర్పాటు చేశారు. దేశవ్యాప్తంగా 19 చోట్ల అత్యవసర ల్యాండింగ్ కోసం ఏర్పాట్లు చేయగా ఆంధ్రప్రదేశ్‌లో ప్రకాశం జిల్లా సింగరాయకొండ-కలికివాయి, బాపట్ల జిల్లా రేణింగవరం-కొరిశపాడు మధ్య హైవే మీద రన్‌వేలు సిద్ధం చేస్తున్నారు. గురువారం రేణింగవరం-కొరిశపాడు మధ్య ఐదు విమానాల ను ట్రయల్‌రన్‌ను సంబంధిత అధికారులు నిర్వహించారు.

## రైతు బంధు పథకం. రైతు భీమా దేశానికే ఆదర్శం

### మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గౌని బుచ్చారెడ్డి



వార్త మిర్రర్ పెబ్బేరు : రైతు సంక్షేమానికి కట్టుబడి అన్ని రకాలుగా సేవలుదిస్తూ సీఎం కేసీఆర్ రైతుల పట్ల దేవుడయ్యారని,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గౌని బుచ్చారెడ్డి అన్నారు.రైతు బంధు,పదో విడత పెట్టుబడి సాయాన్ని రైతు ఖాతాలో జమచేయడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు.కేంద్ర ప్రభుత్వం తెలంగాణపై విషం చిమ్ముతూ అభి వృద్ధికి ఆటంకం కలిగిస్తున్నా ముఖ్యమంత్రి కేసీఆర్,సంక్షేమాన్ని ఆపలేదన్నారు యాసం గి పంటకాలానికి ముందే రైతులకు పెట్టుబడి సాయాన్ని అందించి రైతులకు దేవుడయ్యారని మరోసారి ఆయన గుర్తుచేశారు.రైతు బంధు,రైతు బీమా,సాగునీటి సదుపాయం 24గంటల ఉచిత కరెంటుతో తెలంగాణ రైతులలో ఆత్మస్థైర్యం పెరిగిందన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఇస్తున్న చేయూత దేశంలో ఏ రాష్ట్రంలో ఇవ్వడం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం సహకారం లేకున్నా తెలంగాణలో సంక్షేమ అబివృద్ధి పథకాలను కేసీఆర్ విజయవంతగా అమలుచేస్తున్నారని రైతులకు సంక్రాంతి పండుగ మందుగానే వచ్చినంత సంతోషంగా ఉందని గౌని బుచ్చారెడ్డి ఈ సందర్భంగా తెలిపారు.

## పోలీస్ అభ్యర్థుల కుటుంబాలను ఆదుకోవాలి

### 50 లక్షల పరిహారం తక్షణమే అందించాలి.. బిజెపి నేత జక్కుల రామ్‌యాదవ్



యాదాద్రి వార్తమిర్రర్ : నకిరేకల్ పట్టణంలో పోలీస్ నియామకాలలో ఈవెంట్స్ కి హాజరై మృతి చెందిన అభ్యర్థులు ఎల్ మహేష్, బి రాజేందర్, ఏం సతీష్ నష్టపరిహారం చెల్లించాలి జక్కుల రామ్ యాదవ్ మాట్లాడుతూ మృతి చెందిన అభ్యర్థులకు ప్రభుత్వం 50 లక్షల పరిహారం ఇవ్వాలని వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యో గం ఇవ్వాలని డిమాండ్ చేశారు. లాంగ్ జంప్ ను నాలుగు మీటర్ల నుండి 3.8 మీట ర్లకు తగ్గించాలన్నారు. రన్నింగ్ షాట్ పుట్ లో క్వాలిఫై అయిన వారిని మెయిన్స్ పరీక్ష రాయడానికి అవకాశం ఇవ్వాలన్నారు. ముగ్గురు అభ్యర్థులు చనిపోయా రని, వారిని ఆదుకోవాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభు త్వంపై ఉందన్నారు. బాధితుల కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. . పోలీస్ ఈవెంట్స్ విషయంలో కేసీఆర్ వెంటనే స్పందించాలని, లేకపోతే నిరు ద్యోగులే ప్రభుత్వాన్ని ఇంటికి పంపిస్తారన్నారు.



## ఇరుముడి పూజలో పాల్గొన్న దండెం రామ్‌రెడ్డి

వార్త మిర్రర్, ఇబ్రహీంపట్నం ప్రతినిధి డిసెంబర్ 29: ఇబ్రహీంపట్నం నియోజకవర్గం, దండుమైలారం గ్రామంలో శివం సన్నిధానంలో అయ్యప్ప స్వాముల ఇరుముడి, పడిపూజ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఇబ్రహీంపట్నం టీపీసీసీ కార్యదర్శి దండెం రాంరెడ్డి. స్వాముల శభరి యాత్ర శుభప్రదం కావాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సీతయ్య , ఎంపీటీసీ నీలకంఠ అరుణ, విశ్వహిందూ పరిషత్ రావినూతల శశిధర్, ఉపసర్పంచ్ హర్షవర్ధన్ రెడ్డి , గురుస్వాములు లింగం గురుస్వామి, రమేష్ గురుస్వామి, కృష్ణ రెడ్డి గురుస్వామి, ధనరాజ్ గురుస్వామి, జనార్ధన్ రెడ్డి గారు, మల్లేష్ గారు, రాహుల్, మధు రాంబాబు, అయ్యప్ప మాలధారణ స్వాములు, మహిళలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## వెల్జల్ గ్రామంలో పలు అభివృద్ధి పనులకు భూమిపూజ

### సర్పంచ్ సంగీత శ్రీనివాస్ యాదవ్

తలకొండపల్లి వార్త మిర్రర్ డిసెంబర్ 29 : తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలో నూతనంగా 10 (పది లక్షల) రూపాయలతో నిర్మిస్తున్న మహిళ సంఘం భవనానికి భూమిపూజ చేశారు. 2) మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా 17 లక్షల రూపాయలతో హైస్కూల్ లో డైనింగ్ హాల్ నిర్మాణానికి భూమి పూజ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జడ్పీ కో ఆప్షన్ మూజీబూర్ రహేమాన్,ఉప్ప సర్పంచ్ అజీజ్,ఎంపీటీసీ అంబాజీ తిరుపతి రెడ్డి,కార్యదర్శి శరత్ ఏ ఈ ఈ లు విద్యాసాగర్,రవి తేజ,వార్డు సభ్యులు యాదయ్య,విజయ్ కుమార్,శ్రీరాములు రైతు సమన్వయ కమిటీ అధ్యక్షుడు నరేందర్ గౌడ్, విష్ణువర్ధన్ యాదవ్ జగదీష్ ఎస్ మ్ సి ఛైర్మెన్ కృష్ణయ్య, సీసీ లక్ష్మయ్య, నాయకులు పెంటయ్య గౌడ్,జంగయ్య,అంజి రెడ్డి, రాజు, దస్తగిరి, రాఘవేందర్, శేఖర్,రాజు,పరందములు ఉపాధ్యాయులు, మహిళ సంఘం సభ్యులు కారోబార్ రవి,చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

## పేదోడికి రైతు బంధు.. రైతు భీమా. కెసిఆర్ అండ

### మాజీ మార్కెట్ చైర్మన్ గౌని బుచ్చారెడ్డి



పెబ్బేరు. డిసెంబర్ 29. (వార్త మిర్రర్ ) : రైతు సంక్షేమానికి కట్టుబడి అన్ని రకాలుగా సేవలుదిస్తూ సీఎం కేసీఆర్ రైతుల పట్ల దేవుడయ్యారని,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గౌని బుచ్చారెడ్డి అన్నారు.రైతు బంధు,పదో విడత పెట్టుబడి సాయాన్ని రైతు ఖాతాలో జమచేయడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు.కేంద్ర ప్రభుత్వం తెలంగాణపై విషం చిమ్ముతూ అభివృద్ధికి ఆటంకం కలిగిస్తున్నా ముఖ్యమంత్రి కేసీఆర్,సంక్షేమాన్ని ఆపలేదన్నారు యాసంగి పంటకాలానికి ముందే రైతులకు పెట్టుబడి సాయాన్ని అందించి రైతులకు దేవుడయ్యారని మరోసారి ఆయన గుర్తుచేశారు.రైతు బంధు,రైతు బీమా,సాగునీటి సదుపాయం 24గంటల ఉచిత కరెంటుతో తెలంగాణ రైతులలో ఆత్మస్థైర్యం పెరిగిందన్నారు.తెలంగాణ ప్రభుత్వం ఇస్తున్న చేయూత దేశంలో ఏ రాష్ట్రంలో ఇవ్వడం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం సహకారం లేకున్నా తెలంగాణలో సంక్షేమ అబివృద్ధి పథకాలను కేసీఆర్ విజయవంతగా అమలుచేస్తున్నారని ఆయన అన్నారు ముఖ్యమంత్రి. కేసీఆర్ . వ్యవసాయ శాఖ మంత్రి. సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి గారికి ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు

# యువత స్వయంశక్తితో ఎదగాలి

### యువతకు అండగా ప్రభుత్వం.. విస్టోర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్

చింతపల్లి, వార్త మిర్రర్ డిసెంబర్ 29: యువత స్వశక్తితో ఎదగాలని నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దేవరకొండ శాసన సభ్యులు,నల్లగొండ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. చింతపల్లి మండలం గొడుకొండ్ల వెంకటేశ్వర నగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన విస్టోర్ ను ఆయన ప్రారంభించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ యువతకు అండగా ప్రభుత్వం నిలుస్తుందని నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పన కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలు తీసుకురావడం జరిగింది అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి,చింతపల్లి మండల భారత రాష్ట్ర సమితి మండల పార్టీ అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్ రెడ్డి,రైతు బంధు అధ్యక్షులు ఉజ్జిని విద్యాసాగర్ రావు,గ్రామ శాఖ అధ్యక్షులు ఆకుతోట నర్సింహ్,భారత సమితి నాయకులు కొండూరు శ్రీనివాస్,మాస భాస్కర్,బాదేపల్లి నీరంజన్,కొడిదూటి లక్ష్మణ్,మల్లోజు గోపి,కట్కూరి నారాయణ గౌడ్,మామిడి పరమష్,సిమర్ల శ్రీను యాదవ్, గడ్డం శేఖర్,జిట్ట జగదీష్,రత్నాల వేణు,విషోరూం నిర్వాహకులు జెడ్ బి పవన్ కుమార్,డిస్ట్రిబ్యూటర్ ఉడుతల ఏ ఎస్ ఎం గోపికృష్ణ,గొడుకొండ్ల విస్టోర్ మేనేజర్ నిరంజన్,తదితరులు పాల్గొన్నారు.



## మహిళలు ఆర్థికంగా ఎదగాలి: ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి



వార్త మిర్రర్, ఇబ్రహీంపట్నం ప్రతినిధి డిసెంబర్ 29: యాచారం మండల కేంద్రంలోని సాయి శరణం గార్డెన్స్ లో జరిగిన మండల మహిళా సమాఖ్య సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంకుల ద్వారా రుణాలు పొందిన పొదుపు సంఘాల మహిళలు వ్యాపారాలు చేసుకుని ఆర్థికాభివృద్ధి సాధించాలని అన్నారు. మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. కావున బ్యాంకు లింకేజీలతో రుణాలు తీసుకున్న మహిళలు వ్యాపారాలు చేసుకుని ఆర్థికంగా ఉన్నత స్థానాలకు చేరుకోవాలన్నారు. సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ వారు తయారు చేసిన వస్తువుల స్టాల్స్ ను ఎమ్మెల్యే ప్రారంభించారు.అనంతరం 38,24,00,000/- రూపాయల బ్యాంకు లింకేజి & 4,63,00,000/- రూపాయల స్త్రీనిధి ఋణాల చెక్కులను సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ మహిళలకు ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సుకన్య, జడ్పిటిసి జంగమ్మ, యదయ్య, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి ప్రభాకర్,అదనపు జిల్లా గ్రామీణ అబివృద్ధి శాఖ అధికారి జంగారెడ్డి, ఎంపీడీఓ విజయలక్ష్మి, జిల్లా ప్రాజెక్టు మేనేజర్ బాల్ రాజ్,స్వర్ణలత, సూర్య, ఉదయ,నర్సింహ్మా, మండల మహిళ సమైక్య అధ్యక్షురాలు పద్మ, డ్వాక్రా సంఘాల మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## నాయిబ్రాహ్మణుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి

### నాయి బ్రాహ్మణ రాష్ట్ర నాయకులు మంకాల సుధాకర్

చైతన్యపురి వార్తమిర్రర్ : తెలంగాణ నాయి బ్రాహ్మణుల వృత్తిదారుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో చైతన్యపురి డివిజన్లో శివాజీ విగ్రహం దగ్గర జనరల్ బాడీ సమావేశం జరిగింది చైతన్యపురి డివిజన్ అధ్యక్షులు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర నాయి బ్రాహ్మణ వృత్తిదారుల అధ్యక్షులు మాంకాల సుధాకర్ పాల్గొని రాష్ట్ర కార్యదర్శి చెన్నారం మల్లేష్ మాట్లాడుతూ నగరంలో కార్పొరేట్ యూనిట్స్ సెలూన్ పేర్లతో సంఘం నిర్ణయించిన నిబంధనలను ఉల్లంఘిస్తూ సెలూన్లు పెడుతున్నారని అన్నారు రాష్ట్ర సంఘం నిర్ణయించిన ప్రకారమే నడుచుకోవాలని ప్రతి సెలూన్ షాప్ కు 300 మీటర్ల దూరంలో సెలూన్లు ఏర్పాటు చేసుకోవాలని అన్నారు ఈ నిబంధన 2015 నుంచి అమలులోకి వస్తుందని అన్నారు ఈ మధ్యకాలంలో చైతన్యపురిలో సంఘ నిర్ణయాలకు భిన్నంగా రెడ్ సీజర్స్ యూనిక్స్ సెలూన్ పేరుతో మహిళలు మరియు పురుషులు కలిపి ఒకే షాపులో ఓపెన్ చేస్తున్నారు పక్కనే ఉన్న షాపులకు ఇబ్బందులు కలిగేలా చేస్తున్నారన్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు కరోనా సమయంలో షాప్ రెంట్లు కరెంటు బిల్లులు కట్టుకుంటూ జీవనం కొనసాగించారని లక్షల



రూపాయలు వడ్డీకి తెచ్చి షాపులు నడిపిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు నాయి బ్రాహ్మణుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని రేపు భారీ ఎత్తున ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఎల్బీనగర్ డివిజన్ నియోజకవర్గం స్థాయి నాయి బ్రాహ్మణులు అందరూ భారీ ర్యాలీలో పాల్గొనవలసిందిగా మనవి చేశారు

## జన్ ఔషధీ కేంద్రాల ద్వారా పేద ప్రజలకు లబ్ధి చేస్తున్న కేంద్ర ప్రభుత్వం

## జిల్లెల రవి యాదవ్

వార్తా మిర్రర్, మల్కాజ్ గిరి : పేద ప్రజల తక్కువ ధర కి మందులను అందించేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన ఔషధి కేంద్రాలను ప్రవేశపెట్టినట్లు బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రచార కార్యదర్శి జిల్లెల రవి యాదవ్ తెలిపారు. మల్కాజిగిరి గౌతమ్ నగర్ డివిజన్ లో బిజెపి సీనియర్ నాయకులు గోపు రమణ రెడ్డి ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటుచేసిన ప్రధానమంత్రి భారతీయ జన ఔషధి కేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ప్రైవేట్ మెడికల్ షాపులో వంద రూపాయలు ఉండే మందులు ప్రధానమంత్రి భారతీయ జన ఔషధీ కేంద్రంలో 15 నుండి 30 రూపాయలకే వస్తుందని,ఈ జన ఔషధ కేంద్రాలనూ పేద ప్రజలను దృష్టిలో ఉంచుకొని తక్కువ ధరకే మందులు అందుబాటులో తేవడానికి ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఈ పథకం ప్రవేశపెట్టారని తెలిపారు. ఇతర మందుల షాపుల కంటే తక్కువ ధరలకు నాణ్యత గల అన్ని మందులు జన ఔషధ కేంద్రంలో దొరుకుతాయని, జన ఔషధ కేంద్రలపై మరింత ప్రచారం కల్పించి ప్రజలకు తెలియజేయవలసిన అవసరం అందరిపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు సునీల్ యాదవ్, ఆర్.మణి రత్నం, భరత్ యాదవ్, గణేష్ యాదవ్ పాల్గొన్నారు.



## వికలాంగులకు అండగా నేనుంటా: బీర్ల అయిలయ్య




యాదాద్రి వార్త మిర్రర్ : యాదగిరిగుట్ట పట్టణంలో వికలాంగుల హెల్పింగ్ సొసైటీ మొదటి వార్షికోత్సవనికి ముఖ్య అతిథిగా హాజరైన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బీర్ల అయిలయ్య ఈ సందర్భంగా సిరిసిల్ల జిల్లా కు చెందిన వికలాంగురాలు రాజేశ్వరి మృతి చెందగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు..అనంతరం మొదటి వార్షికోత్సవం సందర్భంగా కేక్ కటింగ్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా దివ్యాంగులు బీర్ల అయిలయ్య గారిని శాలువా తో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీర్ల అయిలయ్య మాట్లాడుతూ.ఐకమత్యంగా ఉంటే ఏదైనా సాధించవచ్చని చాటి చెప్పిన మీ వికలాంగుల హెల్పింగ్ సొసైటీ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఏడ్ల బండి,నుండి ఎయిర్ బస్ కనిపెట్టే అంత తెలివితేటలు జ్ఞానం మీకు ఉందని అన్నారు.మన జిల్లా కి చెందిన జైపాల్ రెడ్డి రేండు కాళ్ళు లేకున్నా ఉత్తమ పార్లమెంట్ సభ్యుడు గా పని చేయడం చాలా గొప్ప విషయమని అన్నారు.ప్రభుత్వం మిమ్మల్ని కేవలం ఓటు వేసే యంత్రాలు గా వాడుకుంటున్నారని మండిపడ్డారు,మీకు ఇవ్వాల్సిన 2016 చట్టం ప్రకారం మీకు పది శాతం వాట కేటాయించలని కోరారు.ప్రభుత్వం మూడు వేల పెన్షన్ ఇచ్చి చేతులు దులుపుకొని మీకు రావాల్సిన వాటిని ఇవ్వటం లేదన్నారు.మీరు వికలాంగులుగా ఉన్నారని బాధపడవద్దను అన్నారు.చెల్లె రాజేశ్వరి చాలా చక్కగా కళ్ళతో కవితలు రాసే చెల్లె మరణించటం చాలా బాధాకరమని తెలిపారు..ప్రభుత్వం వారి మేధా శక్తి కి అనుగుణంగా వారికి ఉద్యోగాలు,పలు అవకాశాలు ఇవ్వాలని తెలిపారు..భవిష్యత్ లో మీకు ఏ సమస్య వచ్చిన నేను ముందు ఉంటానని తెలిపారు.మీకు మీ సమస్యల కోసం ఎప్పుడు పోరాటం చేస్తామని అన్నారు..

## బాధిత కుటుంబని పరామర్శ

### కుటుంబ సభ్యులకు పదివేలు ఆర్థిక సాయం

పెబ్బేరు. శ్రీరంగాపూర్. డిసెంబర్ 29 (వార్త మిర్రర్) : శ్రీ రంగాపురం తెలుగుదేశం పార్టీ నాయకులు సత్యం యాదవ్ కుమారుడు రాజేందర్ యాదవ్ ఇటీవల మృతి చెందగా విషయం తెలుసుకున్న ఉమ్మడి పెబ్బేరు మండల టీడీపీ నాయకులు వారి స్వగృహానికి వెళ్లి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. వారి మృతి పట్ల విచారం వ్యక్తం చేసి ప్రఘూడ సానుభూతి వ్యక్తం చేశారు.అతని కుటుంబానికి టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు మాజీ రాజ్యసభ సభ్యులు రావుల చంద్రశేఖర్ రెడ్డి ఫోన్ ద్వారా పరామర్శించి పదివేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు.కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజశేఖర్, శ్రీ రంగాపురం మండల అధ్యక్షుడు మాధవ రెడ్డి,సితార వెంకటేశ్వర్లు,గోల్డ్ బాలస్వామి,ఎల్లగౌడ్,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



**కందుకూరు ఘటనపై నివాళులు అర్పించిన టీడీపీ నాయకులు**

కందుకూరుఘటనలో ప్రాణాలు కోల్పోయినవారికి ఉమ్మడి మండల టీడీపీ నాయకులు మౌనం పాటించి నివాళులర్పించారు. వారి కుటుంబాలకు టీడీపీ అండగా ఉంటుందని అన్నారు.కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజశేఖర్, శ్రీ రంగాపురం మండల అధ్యక్షుడు మాధవ రెడ్డి,సితార వెంకటేశ్వర్లు,గోల్డ్ బాలస్వామి,ఎల్లగౌడ్,నాగరాజు

# రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా సముద్రాల



కాప్రా,వార్త మిర్రర్,డిసెంబర్29:తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గా మాజీ కేంద్రమంత్రి సముద్రాల వేణుగోపాల చారిని నియమిస్తూ గురువారం రాష్ట్ర చీఫ్ సెక్రటరీ సోమేశ్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు.కార్పొరేషన్ చైర్మన్ పదవి రెండు సంవత్సరాల పాటు కొనసాగుతుందని ఉత్తర్వులలో పేర్కొన్నారు. సముద్రాల వేణుగోపాల చారి సేవలు గుర్తించి ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పదవి ఇచ్చినందుకు మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు,ఏ.ఎస్ రావు నగర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాసం మహిపాల్ రెడ్డి,నాయకులు కార్యకర్తలు అభినందనలు తెలిపారు.రైతులకు మరెన్నో సేవలు చేయాలని భవిష్యత్తులో ఇలాంటి పదవులు మరెన్నో పొందాలని ఆకాంక్షించారు.



## పలు నిర్యాణ కార్యక్రమంలో పాల్గొన్న శాసనమండలి చైర్మన్

మిర్యాలగూడ వార్త మిర్రర్ : మిర్యాలగూడ మండలం గూడూరు గ్రామ పంచాయతీ కాంగ్రెస్ నాయకులు, మాజీ సర్పంచ్ మేడే ప్రతాప్ రెడ్డి , యాద్గార్ పల్లి గ్రామానికి చెందిన స్వతంత్ర సమరయోధులు గార్లపాటి రామకృష్ణ రెడ్డి మరియు దామరచర్ల గ్రామానికి చెందిన కందుల వెంకట్ రెడ్డి ఇటీవలే మరణించారు, ఈరోజు వారి స్వగృహాల నందు జరిగిన నిర్యాణ కార్యక్రమాలలో పాల్గొని వారి చిత్రపటాలకు పూలు వేసి నివాళ్ళు అర్పించి అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించిన శాసన మండలి చైర్మన్ శ్రీ.సుఖేందర్ రెడ్డి గారు, శాసన సభ్యులు శ్రీ.నల్లమోతు భాస్కర్ రావు గారు, నల్గొండ జిల్లా రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి గారు, కార్యక్రమంలో నల్లగొండ జిల్లా రైతు బందు సమితి సభ్యులు వీరకోటి రెడ్డి, మండల కో ఆప్షన్ సభ్యులు నాగుల్ మీరా, నాయకులు పడిగాపాటి పెదకోటి రెడ్డి, అంగోతు హతిరాం నాయక్, మాధర్ బాబా, మాజీ మార్కెట్ కమిటి డైరెక్టర్ పులి జగదీష్, సర్పంచ్ దుండిగల యాదమ్మ శ్రీనివాస్, మాలోతు రవీందర్ నాయక్, ఎం.పీ.టీ.సీ సోము సైదిరెడ్డి, బాల సత్యనారాయణ, కందుల నాగిరెడ్డి, పడిగాపాటి శ్రీనివాస్ రెడ్డి, బైరం గోపి, రఫీ, పరంగి సురేశ్ తదితరులు పాల్గొన్నారు.



## మండల స్థాయి టిఎల్ఎం మేళా

వార్త మిర్రర్ ప్రతినిధి కోరుట్ల 29 : కోరుట్ల మండల స్థాయి టి ఎల్ ఎం (టీచింగ్,లర్నింగ్,మెటీరియల్) మేళా మండల పరిషత్ మార్కండేయ వీధి కోరుట్ల నందు జరిగింది.ఈ కార్యక్రమంలో యం.పి.పి తోట నారాయణ మాట్లాడుతూ ఈ మేళాను మండలంలోని ప్రాథమిక,ప్రాథమికోన్నతపాఠశాల లకు చెందిన ఉపాధ్యాయులు సాధ్వినియోగ పరుచుకొని విద్యార్థుల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.మునిసిపల్ చైర్మన్ అన్నం లావణ్య అనిల్ మాట్లాడుతూ విద్యరంగ అభివృద్ధికి ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని మేళా చక్కగా నిర్వహించారని ఉపాధ్యాయులను అభినంది ంచారు. తెలుగు,ఇంగ్లీష్,గణితం,పరిసరాల విజ్ఞానం లకు సంబంధించిన పుస్తకాలు వి ద్యార్థులకు సులభంగా అర్థమయ్యే రీతిలో ఉపయోగపడే టీచింగ్,లర్నింగ్ లను ప్రదర్శిం చారు. ఉత్తమంగా ప్రధార్శనను ఇచ్చిన ఉపాధ్యా యులకు ఈ సంధర్భంగా బహుమ తులు ఇచ్చారు. వార్డు కౌన్సిలర్ గంధం గంగాధర్, జిల్లా సెక్టోరియల్ అధికారి కొక్కుల రాజేష్, మండల విద్యాధికారి గంగుల నరేశం, మండల నోడల్ ఆఫీసర్ నల్ల శంకర్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు. జి.భూపతి,యం.భూమయ్య,యన్.భూమయ్య,కె.లలిత, ఆర్.పి లు అందే శివప్రసాద్, అశోక్,సోమా గంగాధర్,శ్రీనివాస్,అహ్మద్ ఖాన్, అజిమ్,సి.అర్పిలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నేడే కొంగరకలన్‌లో టీయూడబ్ల్యూజే జిల్లా మహాసభ

### ముఖ్య అతిథులుగా మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ

### విద్యాశాఖ మంత్రివర్యులు సబితా ఇంద్రారెడ్డి లిటి.యు.డబ్ల్యూ.జే నియోజకవర్గ అధ్యక్షులు సురమోని సత్యనారాయణ పిలుపు

వార్త మిర్రర్ ,ఇబ్రహీంపట్నం ప్రతినిధి డిసెంబర్ 29: రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని టీయూడబ్ల్యూజే (హెచ్- 143)రంగారెడ్డి జిల్లాలో నేడు జరిగే జిల్లా మహాసభకు జర్నలిస్టులంతా అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని టీయూడబ్ల్యూజే (హెచ్ 143) ఇబ్రహింపట్నం అధ్యక్షులు సురమోని సత్యనారాయణ పిలుపునిచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ ఆధ్వర్యంలో జర్నలిస్టుల సంక్షేమం కోసం కార్యక్రమాలు అమలు చేస్తూనే, ప్రస్తుతం నెలకొన్న జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం సంఘ నాయకత్వం కృషి చేస్తున్నట్లు చెప్పారు.జర్నలిస్టుల సంక్షేమానికి మంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు రూ.100 కోట్ల నిధులను కేటాయించారని, జర్నలిస్టుల సంక్షేమం కోసం వెచ్చిస్తున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఈ సందర్భంగా జిల్లాలో పలువురి జర్నలిస్టులకు అమలు చేసిన కృషిని ఉదహరించారు. ఒక వైపు ప్రభుత్వం నుంచి రావాల్సిన సంక్షేమ పథకాల కోసం కృషి చేస్తూనే, మరోవైపు జర్నలిస్టుల సంక్షేమానికి కావలసిన ప్రణాళికను అమలు చేస్తున్న ఘనత తెలంగాణ మీడియా అకాడమీకే దక్కిందని స్పష్టం చేశారు. అల్లం నారాయణ ఆధ్వర్యంలో మీడియా అకాడమీ కరోనా కాలంలో వేలాది మంది జర్నలిస్టులకు అండగా నిలబడిందని వెల్లడించారు. శుక్రవారం ఉదయం 10గంటలకు జర్నలిస్ట్ జిల్లా మహాసభలు కొంగరకలాన్ కల్వకోలు లక్ష్మి దేవమ్మ గార్డెన్ ఫంక్షన్ హాల్లో ప్రారంభం కానున్నట్లు ఆయన చెప్పారు.మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ ప్రారంభించే ఈ సభలకు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ముఖ్య అతిథిగా హాజరు కానున్నట్లు పేర్కొన్నారు.అలాగే రంగారెడ్డి జిల్లాలోని ఎమ్మెల్యేలు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి, సుధీర్ రెడ్డి, చంటి, క్రాంతి కుమార్, అరికెపూడి గాంధీ ప్రకాష్ గౌడ్, కాలే యాదయ్య, అంజయ్య యాదవ్, జైపాల్ యాదవ్, జిల్లా పరిషత్ చైర్మన్ తీగల అనిత రెడ్డి, టి యు డబ్ల్యూ జె రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అస్కాని మారుతి సాగర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు రమేష్ హజరి, టి ఈ ఎం జే యు రాష్ట్ర అధ్యక్షులు ఎండి ఇస్మాయిల్ ,ప్రధాన కార్యదర్శి రమణ కుమార్, టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సాగర్ ,ప్రధాన కార్యదర్శి గాదం రమేష్, కోశాధికారి వెంకటేష్,ఆదిభట్ల మున్సిపల్ చైర్మన్ కొత్త ఆర్థిక ప్రవీణ్ గౌడ్, వైస్ చైర్మన్ కోరె కలమ్మ జంగయ్య తో పాటు సంఘ భాద్యులు హాజరవుతారని చెప్పారు.

# నాయి బ్రాహ్మణుల సమస్యల పరిష్కారానికి కృషి:- ముద్దగౌని రామ్మోహన్‌గౌడ్



రంగారెడ్డి రూరల్... వార్తమిర్రర్ : నాయి బ్రాహ్మణుల సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తానని ఎల్బీనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ ముద్దగౌని రామ్మోహన్ గౌడ్ పేర్కొన్నారు. ఇప్పటికే అన్ని వ్యాపార రంగాలలో విస్తరించిన కార్పొరేట్ సంస్థలు గత కొద్ది రోజులుగా నాయి బ్రాహ్మణుల కులవృత్తి అయినటువంటి క్షౌరవృత్తిలో కూడా వ్యాపారాన్ని విస్తరింప చేయాలని చూస్తున్నారని దినపత్రికలలో సామాజిక మాధ్యమాలలో చూస్తున్న విషయం తెలిసిందే. ఈ విషయం తెలిసినప్పటి నుంచి క్షౌరవృత్తి పైనే ఆధారపడి జీవనం కొనసాగిస్తున్న నాయి బ్రాహ్మణులు ఆందోళనకు గురి అవుతున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ నాయి బ్రాహ్మణ మరియు క్షౌరా వృత్తిదారుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో చైతన్యపురి లో ఎల్బీనగర్ బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జ్ రామ్మోహన్ గౌడ్ కి తమ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని వినతి పత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించిన రామ్మోహన్ గౌడ్ నాయి బ్రాహ్మణుల సమస్యల పరిష్కారానికి గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ పురపాలక శాఖా మంత్రి కేటీఆర్ దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారం తమ వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో క్షౌర వృత్తిదారుల ప్రతినిధులు మంకాల సుధాకర్ చెన్నారం మల్లేష్ గొలనుకొండ అశోక్ శ్రీనివాస్ రాము కిరణ్ యాదయ్య చింతల శ్రీను కిరణ్ కుమార్,నరేందర్ దశరథ,పార్వతయ్య,చందర్ లింగం, ఎల్లన్న,వెంకన్న,మనోహర్ జ్యోతి వెంకటేష్ దయానంద్ దేవేందర్ తదితరులు పాల్గొన్నారు

# శివన్నారాయణపురం కాలనీ మహిళలు పెద్దఎత్తున బీజేపీలో చేరిక

### మహిళా సాధికారత బీజేపీతోనే సాధ్యం- శ్రీరాములు

### తొలి మహిళా ఆర్థికశాఖామంత్రి గా సీతారామన్ కు పగ్గాలు

### సీఎం కేసీఆర్ పాలనలో ఆడపడుచులకు గుర్తింపు లేదు

### బడంగ్ పేట కార్పొరేషన్ నుంచి బీజేపీలో చేరిన మహిళలు



రంగారెడ్డి రూరల్... వార్తమిర్రర్ : బడంగ్ పేట కార్పొరేషన్ 22వ డివిజన్ శివన్నారాయణపురం కాలనీ నుంచి మహిళలు పెద్దఎత్తున బీజేపీలో చేరిన . బీఎంసీ అధ్యక్షుడు చెరుకుపల్లి వెంకటరెడ్డి కార్పొరేటర్ అనితాప్రభాకర్ ఆధ్వర్యంలో మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ కార్యాలయంలో కాషాయం కండువాలు కప్పుకున్నారు. నాదర్ గుల్ బీజేపీ కార్యాలయంలో మహిళలకు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పాలనలో మహిళలకు సరైన గుర్తింపు లేదన్నారు. మహిళా సాధికారత కేవలం బీజేపీ ప్రభుత్వంతోనే సాధ్యమన్నారు శ్రీరాములు. కేంద్రంలో ప్రధాని నరేంద్రమోడీ తొలి మహిళా ఆర్థికశాఖా మంత్రి గా నిర్మలాసీతారామన్ చేసి ఆడపడుచులను గౌరవించారని చెప్పారు. కేంద్రప్రభుత్వంలో 11 మంది మహిళలకు మంత్రివర్గంలో చోటు కల్పించారని అందెల శ్రీరాములు గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం అధ్యక్షుడు రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి సీనియర్ నాయకులు చిత్రం శ్రీను మహిళామోర్చా నాయకురాలు నివేదిత అర్చన శివ ముదిరాజ్ భరత్ సహా బీజేపీలో చేరిన చిట్టెమ్మ పద్మ, భాగ్యలక్ష్మీ వెంకటమ్మ విజయలక్ష్మీ తిరుపతమ్ , నాగమణి లక్ష్మీ స్వరూప తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు ఇళ్ల స్థలాలు రేషన్ కార్డులు పింఛన్లు ఇవ్వాలని సిపిఐ ఆధ్వర్యంలో ఆర్డీవో ఎంఆర్ఓ కార్యాలయం ముందు ధర్నా

### సిపిఐ నేత , ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు సుతారి రాములు



వార్త మిర్రర్ ప్రతినిధి కోరుట్ల 29 : అర్హులైన పేదలకు డబుల్ బెడ్ రూములు కట్టించి ఇవ్వాలని అలాగే వృద్ధులకు వికలాంగులకు వితంతువులకు ఆసరా పెన్షన్ ఇవ్వాలని కోరుతూ ర్యాలీ ధర్నా చేపట్టారు.కోరుట్ల డివిజన్లో గురువారం రోజున భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో సి. ప్రభాకర్ భవన్ నుండి ఆర్డిఓ మరియు ఎంఆర్ఓ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి ధర్నా చేశారు అనంతరం దరఖాస్తు ఫారం లు తాసిల్దార్ కు అందజేశారు.ఈ ధర్నాలో సిపిఐ జిల్లా నేత , ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు సుతారి రాములు పట్టణ కార్యదర్శి ఎన్నం రాదా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యలు పరిష్కరించక పోవ డంలో నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా కాల యాపన చేస్తుందని అన్నారు. అర్హులైన పేదలందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందడం లే దని, దళిత బంధు పథకం ప్రవేశపెట్టి సంవత్సరం గడిచిపోయిన అందరికీ ఇవ్వలేదు, రైతు లకు లక్ష రూపాయలు రుణమాఫీ చేస్తామని చెప్పి పూర్తిగా మాఫీ చేయలేదని పేర్కొన్నారు. రా ష్ట్రం ఏర్పడ్డప్పటినుండి ఇప్పటివరకు కొత్త రేషన్ కార్డు ఇవ్వలేదు, అర్హులైనవారికి డబుల్ బెడ్ రూమ్ కట్టించి ఇవ్వాలని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం ఇటీవలే స్థలము ఉన్న ఇళ్ల నిర్మాణం కు 3 లక్షలు ఇస్తామని ప్రభుత్వం ప్రకటించిందని అవి నిర్మాణానికి సరిపోవని ఐదు లక్షల ఇవ్వాలని అనేక మంది అర్హులైన వృద్ధులకు వికలాంగులకు వితంతువులకు ఆసరా పెన్షన్ అందించాలని, ప్రతి దళిత కుటుంబానికి దళిత బందు ఇవ్వాలని విద్యా వైద్య ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. సిపిఐ నేతలు అందెరామయ్య, సాంబార్ మహేష్, గుండేటి పోశెట్టి, రామిల్ల రాంబాబు, ఎస్.కె చాంద్ పాషా, వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు

# దేవరకొండ దివంగత మాజీ ఎమ్మెల్యే రాగ్య నాయక్ సేవలు మారువలేనివి

### పీసీసీ సభ్యులు జాల నర్సింహారెడ్డి



దేవరకొండ డిసెంబర్ 29 వార్త మిర్రర్ : గిరిజన నేత దేవరకొండ మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ ధీరవత్ రాగ్య నాయక్ సేవలు మరువలేనివి అని పీసీసీ సభ్యులు, చిత్రీయాల సింగిల్ విండో చైర్మన్ జాల నర్సింహారెడ్డి అన్నారు.గురువారం దేవరకొండ పట్టణంలో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో దేవరకొండ దివంగత మాజీ ఎమ్మెల్యే రాగ్యనాయక్ 21వ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మాజీ ఎమ్మెల్యే దివంగత రాగ్య నాయక్ గిరిజన ప్రాంతమైన దేవరకొండ నియోజకవర్గం అభివృద్ధి కోసం ఆయన అహర్నిశలు కృషి ముఖ్యంగా గిరిజన ప్రాంతమైన గిరిజనుల కోసం ఆయన అనుక్షణం పరితపించేవాడని నరసింహారెడ్డి గిరిజన ప్రాంతమైన దేవరకొండ లో వారుకంటూ ఒక గుర్తింపు ఉందని ఆయన తెలిపారు..ఈకార్యక్రమంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి కొర్ర రాంసింగ్ నాయక్,జరుపుల లక్ష్మీ, నియోజకవర్గ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ,జిల్లా ప్రధాన కార్యదర్శి ఉమెర్ కాశిం,నియోజకవర్గ ప్రదాన కార్యదర్శులు వివిఆర్,రమ్మీ,ఇంతియాజ్,యువజన కాంగ్రెస్ నేతలు మహేందర్,కార్తిక్,మంగ్య నాయక్, సాయిరాథోడ్, మధు.రవి. జగన్.రాజు. చరణ్.కిషన్.ప్రభు.పవన్.ప్రసాద్.ఆనంద్. అజయ్. శివ. తదితరులు పాల్గొన్నారు...



## బిజెపి ఆధ్వర్యంలో మహా అన్నదానం

పరకాల : వార్త మిర్రర్ : పరకాల పట్టణంలోని అయ్యప్ప ఆలయంలో గురువారం మహా అన్నదాన కార్యక్రమాన్ని బిజెపి ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే, బిజెపి రాష్ట్ర నాయకులు మొలుగూరి బిక్షపతి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాలకు , మండలాలకు చెందిన అయ్యప్ప స్వాములు బిక్షను స్వీకరించి మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి నీ ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బిజెపి పరకాల నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్. పెసరు విజయ్ చందర్ రెడ్డి , బిజెపి కౌన్సిలర్లు జయంతి లాల్ , భద్రయ్య , పూర్ణ చారి, బిజెపి నాయకులు కచం గురు ప్రసాద్ , పురుషోత్తం , కుక్కల విజయ్ , గోపీనాథ్ , అబ్బాస్ , కక్కు రాజు , సిద్దు , అయ్యప్ప ఆలయం గురు స్వాములు , స్వాములు పాల్గొన్నారు.



## దేవరకొండ మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో బ్యాంకర్ల సమావేశం

దేవరకొండ డిసెంబర్ 29 వార్త మిర్రర్ : దేవరకొండ లో మున్సిపాలిటీ మెప్మా విభాగం లో గురువారం నాడు మున్సిపల్ కమిషనర్ వెంకటయ్య ఆధ్వర్యంలో దేవరకొండ టౌన్ లెవెల్ బ్యాంకర్స్ సమావేన్ని నిర్వహించారు. ఈ సమావేశం లో బ్యాంక్ లింకేజ్,సెప్, కొత్త మహిళ సంఘం ఏర్పాటు, స్ట్రీట్ వెండర్లకు పట్టణంలోని బ్యాంక్ లు 100 శాతం లోన్ పూర్తి చేయాలని కమిషనర్ వెంకటయ్య బ్యాంకర్స్ కు ఆదేశించారు. ఈ సమావేశం లో దేవరకొండ స్టేట్ బ్యాంక్ ఒఫ్ ఇండియా మేనేజర్ బషీర్, ఫీల్డ్ ఆఫీసర్ ప్రశాంత్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ శంకర్ నాయక్,ఆంధ్ర ప్రదేశ్ గ్రామీణ వికాస బ్యాంక్ దేవరకొండ బ్రాంచ్ మేనేజర్ బుచ్చన, ఆంధ్ర ప్రదేశ్ గ్రామీణ వికాస బ్యాంక్ డిండి %ఇ% రోడ్ బ్రాంచ్ మేనేజర్ మణికంఠ, బ్యాంక్ ఆఫ్ ఇండియా సూర్య ప్రణీత్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ మేనేజర్ నవీద్, మెప్మా టి.ఎం.సి జగమంతు, రిసోర్స్ పర్సన్ లు పాల్గొన్నారు.



## అయ్యప్ప స్వామి మహా పడిపూజలో పాల్గొన్న చిగురింత నరసింహారెడ్డి

రంగారెడ్డి రూరల్... వార్త మిర్రర్ : బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని బాలాపూర్ గ్రామంలో కో ఆప్షన్ మెంబర్ రఘునందన్ చారి నిర్వహించిన అయ్యప్ప స్వామి మహా పడిపూజ లో పాల్గొన్న మన బడంగ్పేట్ నగర పంచాయతీ మాజీ వైస్ చైర్మన్ మరియు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిగురింత నరసింహా రెడ్డి గారు పన్నాల పర్వతాల్ రెడ్డి తదితరులు పాల్గొని అయ్యప్ప ఆశీస్సులు పొందారు.




## జాతీయ బాక్సింగ్ శిక్ష శిబిరానికి ఎంపికైన శ్రీ చరణ్ ను అభినందించిన శాసనమండలి చైర్మన్

మిర్యాలగూడ వార్తమిర్రర్ : నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణానికి చెందిన బాక్సింగ్ క్రీడాకారుడు శ్రీ చరణ్ శిక్షణ శిబిరానికి ఎన్నికైనందుకు శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి , శాసనసభ్యులు నల్లమోతు భాస్కరరావు గురువారం మిర్యాలగూడ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో అభినందించారు. శ్రీ చరణ్ ఇటీవల పాట్నాలో బాక్సింగ్ ఫెడరేషన్ అఫ్ ఇండియా నిర్వహించిన జాతీయ స్థాయి బాక్సింగ్ పోటిల్లో కాంస్య పతకాన్ని సాదించి భారత జట్టు శిక్షణ శిబిరానికి ఎంపిక అయ్యారని, వైజాగ్ లో జరిగిన జాతీయస్థాయి బాక్సింగ్ పోటీలలో ముఖేష్, తేజ కాంస్య పతాకాలు సాధించారని బాక్సింగ్ కోచ్ రవీందర్ తెలియజేశారు. జాతీయ జట్టు శిక్షణ శిబిరానికి ఎంపిక అయినందుకు శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ , కౌన్సిలర్ ఉదయ్ భాస్కర్, గొంగిడి సైదిరెడ్డి, ఆయిల్ శ్రీను, తదితరులు పాల్గొన్నారు.



## జాతీయ తెలుగుదేశంలో ఏ బాధ్యత అప్పజెప్పిన నిర్వహించడానికి సిద్ధం

### టిడిపి రాష్ట్ర కార్యదర్శి చిత్రాల సంతోష్ సాగర్

యాదాద్రి వార్త మిర్రర్ : జాతీయ తెలుగుదేశం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎమ్మెల్సీ నారా లోకేష్ బాబు ని కలిసి ఘనంగా సన్మానించి యువ గాలం పేరుతో జనవరి నా 4 వేల కిలోమీటర్లు 400 రోజులు పాదయాత్రకు మేము కూడా నీ వెంటే ఉంటామని తెలియజేసిన చిత్రాల సంతోష్ సాగర తెలంగాణ రాష్ట్రంలో ఏ బాధ్యత అప్పజెప్పిన నిర్వహించడానికి సిద్ధంగా ఉన్నానని నారా లోకేష్ తో అన్నారు ఈ కార్యక్రమంలో సందీప్ సాగర్ పాషా దర్శన్ రాము తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణా ప్రజలను తప్పుదోవ పట్టింస్తున బీ అర్ యస్ ప్రభుత్వం

### బిజెపి నల్లగొండ జిల్లా మీడియా కన్వీనర్ పాలకూరి రవి గౌడ్



నల్లగొండ వార్తమిర్రర్: కేంద్ర ప్రభుత్వం ఆంక్షలు విధించిందని ఫలితంగా 40,000 కోట్ల ఆదాయం తగ్గిపోయిందని బి ఆర్ ఎస్ ప్రభుత్వం అవాస్తవాలను సృష్టించి వాస్తవాలను తప్పుదోవ పట్టిస్తోంది అని బిజెపి జిల్లా మీడియా కన్వీనర్ పాలకూరి రవి గౌడ్ అన్నారు అసలు వాస్తవం ఏమిటంటే టి ఎస్ ఆఫ్-బడ్జెట్ రుణాలను దాచిపెట్టింది . విద్యుత్ సంస్కరణలను అమలు చేయలేదు, మరియు 14 ఫైనాన్స్ కమిషన్ ప్రకారం ఇప్పటికే 11207 కోట్ల రుణాన్ని రాష్ట్ర ప్రభుత్వం పొందింది అని రవి గౌడ్ అన్నారు



## అనుమతి లేకుండా ధర్నాలు రాస్తారోకోలు చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవు :పరకాల సిఐ పుల్యాల కిషన్

పరకాల : వార్త మిర్రర్ : వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవి రంగనాథ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు గురువారం పరకాల సిఐ పుల్యాల కిషన్ , ఎస్సై ప్రశాంత్ అన్ని రాజకీయ పార్టీల ముఖ్య నేతలతో పోలీస్‌స్టేషన్లో సమావేశ నిర్వహించారు. సిఐ మాట్లాడుతూ. అనుమతులు లేకుండా ధర్నాలు , నిరసనలు , రాస్తారోకలు, నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, ప్రజాశాంతికి, జనజీవనానికి, ఎటువంటి ఆటంకాలు కలిగించరాదని, ఒకవేళ ఏదైనా కార్యక్రమం నిర్వహించాలంటే ముందస్తుగా దరఖాస్తులు చేసుకొని పై అధికారుల నుండి అనుమతులు వచ్చిన తర్వాత నిర్వహించుకోవచ్చు అని అన్నారు. ఈ సమావేశంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

# తండాలను గ్రామపంచాయతీలుగా మార్చిన ఘనత కేసీఆర్‌దే

**తమ తండాలను,తమ గూడలను తామే అభివృద్ధి చేసుకునే అవకాశం కల్పించింది తెలంగాణ ప్రభుత్వం**

**మిషన్ భగీరథ ద్వార ప్రతి ఇంటింటికి సురక్షితమైన తాగు నీరు**

**చందంపేట మండలం బిల్డింగ్ తండా,మనవత్ తండాలలో రూ.40లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

**“ ఊరు -మన ప్రభుత్వం-మన పథకాలు” పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే రవీంద్రకుమార్**







చందంపేట డిసెంబర్ 29 వార్త మిర్రర్ : తండాలను గ్రామపంచాయతీలుగా మార్చిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ ది అని దేవరకొండ శాసన సభ్యులు, నల్గొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ గారు గుర్తు చేశారు.శనివారం ఊరు -మన ప్రభుత్వం-మన పథకాలు” కార్యక్రమం భాగంగా చందంపేట మండలం బిల్డింగ్ తండాలో రూ.20లక్షల,మనవత్ తండాలో రూ.20లక్షల పనులకు ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా తాండలలో ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ గారికి ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....గిరిజనుల జీవితాల్లో వెలుగులు నింపిన ఘనత సీఎం కేసీఆర్ ది అని ఆయన అన్నారు.తమ తండాలను,తమ గూడలను తామే అభివృద్ధి చేసుకునే అవకాశం కల్పించింది తెలంగాణ ప్రభుత్వం అని ఆయన గుర్తు చేశారు.గ్రామాలు సర్వతోముఖాభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుంది అని ఆయన అన్నారు.ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు ఇతర రాష్ట్రాలకు ఆదర్శం అని ఆయన తెలిపారు.మిషన్ భగీరథ ద్వార ప్రతి ఇంటింటికి సురక్షితమైన తాగు నీరు అందించడం జరిగింది అని ఆయన తెలిపారు.నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తా అని ఆయన అన్నారు.ప్రతీ నెల పల్లె ప్రగతి కింద నిధులను మంజూరు చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని ఆయన అన్నారు.సీఎం కేసీఆర్ వచ్చాక ఆసరా పెన్షన్లు,నిరంతర ఉచిత కరెంటు, ఆడపిల్ల పెళ్లికి ఆర్థిక సాయం చేసుకుంటున్నామంటూ.. ఏ పైరవీ చేయకుండానే షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మితోనే ఆడపిల్ల పెళ్లి చేసుకుంటున్నారని ప్రభుత్వ సంక్షేమం అని ఆయన వివరించారు.తెలంగాణలో అన్ని వర్గాలకు మంచి చేయడమే టీఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమని, ప్రతి వర్గాన్ని కడుపులో పెట్టుకొని కాపాడుకుంటున్నది బిఆర్ఎస్ ప్రభుత్వం అని ఆయన తెలిపారు.దేశంలో ఏ రాష్ట్రంలో జరగని అభివృద్ధి కార్యక్రమాలు ఇవాళ తెలంగాణలో జరుగుతున్నది అని ఆయన పేర్కొన్నారు.బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా మారాయని అన్నారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అందజేస్తున్న రైతు బంధు, రైతు బీమా, 24 గంటల ఉచిత విద్యుత్ పథకాల గురించి గ్రామస్తులకు అవగాహన కల్పించాలని కార్యకర్తలను కోరారు. అంతేగాకుండా, గ్రామాల్లో నిర్మిస్తున్న వైకుంఠ ధామాలు, పల్లె ప్రకృతి వనాలు, సీసీ రోడ్ల నిర్మాణం, చెత్త సేకరణ కోసం ట్రాక్టర్లను ప్రభుత్వం అందజేస్తున్నదని చైతన్యపర్చాలని కోరారు. ప్రతీ గ్రామంలో రైతులను విజ్ఞానవంతులుగా చేసేందుకు రైతు వేదికలను ప్రభుత్వం నిర్మించిందని చెప్పాలని కోరారు. పేదింటి అడబిడ్డల పెండ్లి కోసం కల్యాలక్ష్మీ, షాదీ ముబారక్ పథకాల ద్వారా ప్రభుత్వం రూ.1,00,116 ఆర్థిక సాయం అందజేస్తున్నదని అన్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవాలను పెంచేందుకు కేసీఆర్ కిట్స్ అందజేస్తున్నదని అన్నారు. ప్రతీ గ్రామంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను మెరుగుపర్చి మౌళికవసతుల కల్పనకు పెద్దపీట వేస్తోందని అన్నారు. నిరుపేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యం కల్పించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి బాధిత కుటుంబాలకు ప్రభుత్వం ఆర్థిక సాయం అందిస్తున్నదని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ నున్సవత్ పార్వతి చందు నాయక్,సర్పంచుల ఫోరం అధ్యక్షులు దొందేటి మల్లా రెడ్డి,బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ముత్యాల సర్వయ్య, రైతు బంధు అధ్యక్షుడు బోయపల్లి శ్రీనివాస్ గౌడ్,నేరడుగొమ్ము జడ్పీటీసీ కేతవత్ బాలు,మాజీ ఎంపీపీ ఏర్పుల గోవింద్ యాదవ్,జడ్పీటీసీ సలహాదారుడు రమావత్ మోహన్ కృష్ణ, యసాని రాజవర్ధన్ రెడ్డి,స్థానిక సర్పంచులు రమావత్ సంతోషకిషన్,లోక్య నాయక్,కేతవత్ శంకర్,వీర రెడ్డి,గోసుల అనంతగిరి,రామకృష్ణ యాదవ్, కొండల్ రెడ్డి,శోభన్ నాయక్,దేవా,రమేష్ నాయక్,బోడ్డుపల్లి కృష్ణ,గోవర్ధన్,తదితరులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 31న జరిగే ప్రగతి భవన్ ముట్టడిని విజయవంతం చేయాలని పిలుపు

### దేవరకొండ యువజన కాంగ్రెస్



దేవరకొండ డిసెంబర్ 29 వార్త మిర్రర్ : పోలీస్ రిక్రూట్ మెంట్ బోర్డ్ చేసిన తప్పిదాలను నిరసిస్తూ ఈనెల 31 న తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు శివ సేన రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టే ప్రగతి భవన్ ముట్టడి కార్యక్రమంను విజయవంతం చేయాలని యువజన కాంగ్రెస్ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షుడు కిన్నెర హరిక్రిష్ణ,రాష్ట్ర కార్యదర్శి కొర్ర రాంసింగ్ నాయక్,జరుపుల లక్ష్మీ పిలుపునిచ్చారు..గురువారం నాడు దేవరకొండ పట్టణంలో జరిగిన యువజన కాంగ్రెస్ సమావేశంలో పాల్గొని వారి డిమాండ్లను తెలిపారు...ఈకార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఉమెర్ కాశిం, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శులు వివిఆర్. రమ్మీ నాయక్. ఇంతియాజ్.యూవజన కాంగ్రెస్ నేతలు మహేందర్. కార్తిక్.మంగ్య నాయక్.ముకురోజు రాజు. సాయి రాథోడ్. దుబ్బా చరణ్. పొట్ట ప్రవీణ్. పవన్.సన్నీ. ప్రసాద్. ఆనంద్. శివ. అజయ్. బాలు.కిషన్ మధు. రవి. సతీష్. తదితరులు పాల్గొన్నారు..

**పోలీస్ కానిస్టేబల్,ఎస్సై ఉద్యోగాభ్యర్థుల తరపున చెస్తున్న డిమాండ్లు**

7 మల్టిపుల్ కోషన్స్ కి సంబంధించి హై కోర్ట్ ఆర్డర్ ఇంప్లిమెంట్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేయాలి. 9 క్వశ్చన్స్( కానిస్టేబుల్), 7 క్వశ్చన్స్ (ఎస్ ఐ) ,తప్పు క్వశ్చన్స్ కి సంబంధించిన మార్కులు అందరికీ కలపాలి. లాంగ్ జంప్ కి సంబంధించి మెన్ 4 మీటర్ నుండి 3.8 మీటర్, ఊమెన్ 2.5 మీటర్ to 2.2 మీటర్ పాత పద్ధతిని తీసుకురావాలి. షాట్ పుట్ కి సంబంధించి పురుషులకు 6మీ. నుండి 5.6 మీటర్లకు మరియు మహిళలకు సంబంధించి 4మీ. నుండి 3.75 మీటర్స్ కి కుదిరిస్తు పాత పద్ధతిలోనే తీసుకురావాలి. 1600 మీటర్స్ రన్నింగ్ అనంతరం 2గంటలు లేదా ఒక రోజు సమయం ఇచ్చి లాంగ్ జంప్ లేదా షాట్ పుట్ నిర్వహించాలి. ఈవెంట్స్ కి సంబంధించి ఇంతకు ముందు నోటిఫికేషన్ లో ఫిజికల్ ఫిట్నెస్ కి సంబంధం లేని పోస్ట్ అయిన కమ్యూనికేషన్, ఫైర్ మెన్, సివిల్ విభాగాల్లో బెస్ట్ ఆఫ్ 2 ఈవెంట్స్ అమలు చేయాలి. ఎస్ ఐ, కానిస్టేబుల్ కి సంబంధించి వేరువేరుగా ఈవెంట్స్ ను నిర్వహించాలి. లాంగ్ జంప్ లో ఆన్ దా లైన్ జంప్ ని కూడా అనుమతించాలి. హైట్ కి సంబంధించిన డిజిటల్ విధానాన్ని తీసేసి, పాత పద్ధతినే తీసుకురావాలి.... యువజన కాంగ్రెస్ డిమాండ్ చేసిన విదంగా పోలీస్ కానిస్టేబల్, ఎస్సై అభ్యర్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

# ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఇతర రాష్ట్రాలకు ఆదర్శం

**గ్రామాలు సర్వతోముఖాభివృద్ధికి ప్రభుత్వం కృషి .. ప్రతీ నెల పల్లె ప్రగతి కింద నిధులను మంజూరు చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ**

**“ ఊరు -మన ప్రభుత్వం-మన పథకాలు” కార్యక్రమం భాగంగా పొల్లెపల్లి గ్రామంలో పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే,రవీంద్ర కుమార్**







చందంపేట డిసెంబర్ 29 వార్త మిర్రర్ : ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు ఇతర రాష్ట్రాలకు ఆదర్శం అని దేవరకొండ శాసన సభ్యులు, నల్గొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.గురువారం ఊరు -మన ప్రభుత్వం-మన పథకాలు” కార్యక్రమం భాగంగా పొల్లేపల్లి,బండ్డమీది తండా గ్రామంలో రూ.20లక్షల పనులకు ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా గ్రామాలలో ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ కి ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తా అని ఆయన అన్నారు.ప్రతీ నెల పల్లె ప్రగతి కింద నిధులను మంజూరు చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని ఆయన అన్నారు.సీఎం కేసీఆర్ వచ్చాక ఆసరా పెన్షన్లు,నిరంతర ఉచిత కరెంటు, ఆడపిల్ల పెళ్లికి ఆర్థిక సాయం చేసుకుంటున్నామంటూ.. ఏ పైరవీ చేయకుండానే షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మితోనే ఆడపిల్ల పెళ్లి చేసుకుంటున్నారని ప్రభుత్వ సంక్షేమం అని ఆయన వివరించారు.తెలంగాణలో అన్ని వర్గాలకు మంచి చేయడమే టీఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమని, ప్రతి వర్గాన్ని కడుపులో పెట్టుకొని కాపాడుకుంటున్నది టిఆర్ఎస్ ప్రభుత్వం అని ఆయన తెలిపారు.దేశంలో ఏ రాష్ట్రంలో జరగని అభివృద్ధి కార్యక్రమాలు ఇవాళ తెలంగాణలో జరుగుతున్నది అని ఆయన పేర్కొన్నారు.టీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా మారాయని అన్నారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అందజేస్తున్న రైతు బంధు, రైతు బీమా, 24 గంటల ఉచిత విద్యుత్ పథకాల గురించి గ్రామస్తులకు అవగాహన కల్పించాలని కార్యకర్తలను కోరారు. అంతేగాకుండా, గ్రామాల్లో నిర్మిస్తున్న వైకుంఠ ధామాలు, పల్లె ప్రకృతి వనాలు, సీసీ రోడ్ల నిర్మాణం, చెత్త సేకరణ కోసం ట్రాక్టర్లను ప్రభుత్వం అందజేస్తున్నదని చైతన్యపర్చాలని కోరారు. ప్రతీ గ్రామంలో రైతులను విజ్ఞానవంతులుగా చేసేందుకు రైతు వేదికలను ప్రభుత్వం నిర్మించిందని చెప్పాలని కోరారు.ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సలహాదారుడు రమావత్ మోహన్ కృష్ణ, రైతు బంధు అధ్యక్షుడు బోయపల్లి శ్రీనివాస్ గౌడ్,నేరడుగొమ్ము జడ్పీటీసీ కేతవత్ బాలు,మాజీ ఎంపీపీ ఏర్పుల గోవింద్ యాదవ్, స్థానిక సర్పంచ్ నగిళ్ళ జంగమ్మ,కేతవత్ శంకర్,నగిళ్ళ మహేష్, శోభన్ నాయక్,బొద్దికురా మహాలక్ష్మయ్య,దేవా,రమేష్ నాయక్,కుమార్,బోడ్డుపల్లి కృష్ణ,అర్జున్,గోవర్ధన్,తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ అవార్డు గ్రహీత ఎన్.వి.టి సత్కరించిన పిఈటిలు, కరాటే మాస్టర్స్ డీఏస్ఏ ప్రధాన కార్యదర్శి తాళ్ల శ్రీధర్‌గౌడ్







దేవరకొండ డిసెంబర్ 29 వార్త మిర్రర్ : దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ కి జాతీయ అవార్డు అందుకోవాడం పురస్కరించుకొని గురువారం నాడు దేవరకొండ నియోజకవర్గ వ్యాయామ ఉపాధ్యాయుల అసోసియేషన్, డియస్ఏ కరాటే మాస్టర్స్,డియస్ఏ ప్రధాన కార్యదర్శి తాళ్ల శ్రీధర్ గౌడ్ విద్యార్థులు కలిసి అధ్యక్షుడు ఎన్.వి.టి ని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వ్యాయామ ఉపాధ్యాయుల పీఈటి, టి.ఏస్ అధ్యక్షుడు చంద్రయ్య,పీ.డి నాగేశ్వరరావు, పీఈటి జయ మాట్లాడుతూ దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ గత 16 సంవత్సరాల నుంచి క్రీడాకారులను ఎంతో ప్రోత్సహిస్తూ, అదేవిధంగా కళాకారుల అండగా ఉంటూ, సమాజ సేవలో ముందు ఉంటూ, ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్న సందర్భాలు ఎన్నో ఉన్నాయి అని వారు అన్నారు..ముఖ్యంగా కరోనా సమయంలో వారు అందిచిన సేవలు మరవలేనివని, పీఈటీలకు కూడా దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఎప్పుడు అండగానే ఉన్నారని అన్నారు..ఈ అవార్డు రావడం చాలా సంతోషకరమని దేవరకొండ నియోజకవర్గం పీఈటి సభ్యులందరూ దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ లో మెంబర్స్ గా ఉన్నామని,వారికి అండగా ఉంటామని ఈ సందర్భంగా తెలిపారు...కరాటే మాస్టర్స్ శ్రీను వెంకట్ మాట్లాడుతూ కరాటే విద్యార్థి, విద్యార్థినిలకు, చాలా అండగా ఉంటుంరని ,వారు రాష్ట్ర, జాతీయ,అంతర్జాతీయ,స్థాయిలో సెలెక్ట్ అయి వెళ్తున్నప్పుడు ఆర్థికంగా,మరి ఏ విధంగా అయినా దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ అండదండలు మాకు ఎప్పుడు ఉంటున్నాయని వారన్నారు..దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ చేస్తున్న సేవలకు ఎప్పుడు తోడుగా ఉంటామని వారు అన్నారు.. ఈ కార్యక్రమంలో భాగంగా అధ్యక్షుడు ఎన్.వి.టి, ప్రధాన కార్యదర్శి తాళ్ల శ్రీధర్ గౌడ్ వారు మాట్లాడుతూ ప్రతిరోజు ఏదో ఒక అసోసియేషన్ వారు దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ కి జాతీయ అవార్డు అందుకున్నా సందర్భంగా ఆనందంతో సన్మానం చేస్తూనే ఉన్నారని,అందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నామని వారు అన్నారు.. దేవరకొండలో కరాటే, టైక్వాండో,స్వర్గీయులైన కోటి మాస్టర్ వల్లనే ఈ నియోజకవర్గంలో కొన్ని వేల మంది విద్యార్థులు నైపుణ్యాన్ని ప్రదర్శించారు అని చెప్పడంలో మాకు చాలా సంతోషంగా ఉందని తెలిపారు.కోటి మాస్టర్ ఎక్కడున్నా వారి ఆశయాలు వారి శిష్యులు నెరవేరుస్తున్నారని,దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ లో కోటి మాస్టర్ కూడా మాస్టర్ గానే ఉన్నాడని, ఈ సందర్భంగా వారిని గుర్తుచేసుకున్నారు..ముందు ముందు మరెన్నో కార్యక్రమాలు చేపడతామని ఈ సందర్భంగా వారు అన్నారు.ఈ కార్యక్రమంలో పీ ఈ టి లు విజయలక్ష్మి, బాబు ,ఎన్ రంగానాయక్ ,మురళి ,తస్లిం, లెనిన్ ,రవి ,రజిత, శోభ ,డాన్స్ మాస్టర్ జగన్ ,కరాటే మాస్టర్స్ విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు...



## నిరుద్యోగ యువత కదలి రండి ఈ నెల 31 తేదీన ప్రగతి భవన్ ముట్టడి విజయవంతం చేయాలని పిలుపు

### నల్గొండ జిల్లా యువజన కాంగ్రెస్ఉపాధ్యక్షులు శ్రీధర్ నాయక్

కొండమల్లేపల్లి డిసెంబర్ 29 వార్త మిర్రర్ : ఈ నెల 31 తేదీన తెలంగాణ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో పోలీస్ కానిస్టేబుల్, ఎస్సై ఉద్యోగ నోటిఫికేషన్ జరిగిన తప్పులను సవరించాలని ఈ క్రింది 9 ప్రధాన డిమాండ్స్ తో ప్రగతి భవన్ ముట్టడి కార్యక్రమం చేపట్టడం జరిగింది అని నల్గొండ జిల్లా ఉపాధ్యక్షులు కేతావత్ శ్రీధర్ నాయక్ తెలియజేశారు.

## జాతి కోసం ఆయన రాక చరిత్రక అవసరం కెసిఆర్ తోనే దేశం బాగు

### బిఆర్ఎస్ నేత ర్యాకల శ్రీనివాస్



యాదాద్రి వార్త మిర్రర్ : దేశంలో గుణాత్మక మార్పు కోసం బిఆర్ఎస్ అధినేత తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ పూరించిన శంఖారావం దేశమంతా మారుమో గుతుంది దేశాన్ని నవ్యపదంలో నడిపించే నాయకుడు సీఎం కేసీఆర్ ఒక్కరేనని భారత జాతి ప్రజలకు తెలుసు దేశ చరిత్రలో అబ్ కి బార్ కిసాన్ సర్కార్ అనే నినాదాన్ని ఎత్తుకున్న మొట్టమొదటి నాయకుడు కేసీఆర్ అని అన్నారు జాతీయ పార్టీ స్థాపించి ఢిల్లీ నడిబొడ్డున బిఆర్ఎస్ జాతీయ కార్యాలయాన్ని ఏర్పాటు చేసి గులాబీ జెండా ఎగరవేసిన తెలుగు ప్రజల గుండెలు ఉప్పొంగేలా చేశారని కీర్తించారు దేశ ప్రజల కష్టాలను తీర్చేందుకు కెసిఆర్ తీసుకున్న సాహసోపేత నిర్ణయంలో దేశ ప్రజలు విద్యార్థులు భాగస్వామ్యం కావాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు బిఆర్ఎస్ నేత ర్యాకల శ్రీనివాస్



## ప్రతీ ఇంటింటికి సురక్షితమైన తాగు నీరు

### దేవరకొండ ఎమ్మెల్యే,బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రవీంద్ర కుమార్

చందంపేట డిసెంబర్ 29 వార్త మిర్రర్ : మిషన్ భగీరథ ద్వార ప్రతీ ఇంటింటికి సురక్షితమైన తాగు నీరు అందిస్తున్నట్లు దేవరకొండ శాసన సభ్యులు,బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.గురువారం చందంపేట మండలం మనవత్ తండాలో రూ.22లక్షలతో చేపడుతున్న మిషన్ భగీరథ ట్యా%శీ%క్ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....గ్రామాలలో తాగు నీటి సమస్య పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తుంది అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో రైతు బంధు అధ్యక్షుడు బోయపల్లి శ్రీనివాస్ గౌడ్,నేరడుగొమ్ము జడ్పీటీసీ కేతవత్ బాలు,మాజీ ఎంపీపీ ఏర్పుల గోవింద్ యాదవ్,జడ్పీటీసీ సలహాదారుడు రమావత్ మోహన్ కృష్ణ, యసాని రాజవర్ధన్ రెడ్డి,స్థానిక సర్పంచ్ లోక్య నాయక్,కేతవత్ శంకర్, శోభన్ నాయక్,దేవా,రమేష్ నాయక్,బోడ్డుపల్లి కృష్ణ,గోవర్ధన్,తదితరులు పాల్గొన్నారు...



## వార్డెన్ కాశయ్య మృతి బాధాకరం :- రామావత్ రమేష్ నాయక్

కొండ మల్లేపల్లి డిసెంబర్ 29 వార్త మిర్రర్ : కొండమల్లేపల్లి మండలంలోని చింత కుంట్ల గ్రామానికి చెందిన పంది కాశయ్య (వార్డెన్) అనారోగ్యంతో బుదవారం మృతి చెందారు.. బహుజన్ సమాజ్ పార్టీ దేవరకొండ అసెంబ్లీ ఇన్చార్జీ రమావత్ రమేష్ నాయక్ నియోజకవర్గ అధ్యక్షులు ఎర్ర కృష్ణ జాంబవ్ వారి మృతదేహానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబాన్ని ఓదారుస్తూ,పంది కాశయ్య గొప్ప అంబేద్కర్ వాది అని,తన జీవితంలో ఎంతోమంది విద్యార్థులు ఉన్నత స్థాయిలో ఉన్నారని వారు తెలిపారు. బాబా సాహెబ్ అంబేద్కర్ఎ ఐడియాలజిని బోధిస్తూ ఎందరో విద్యార్థులను తీర్చిదిన్నతువంటి వ్యక్తి ఇవాళ మన మధ్య లేకపోవడం బాధాకరమని అన్నారు..వారితో పాటు మండల కన్వీనర్ కూర శ్రీకాంత్, పిఏ పల్లి మండల కన్వీనర్ ధర్మపురం శ్రీనివాస్, సామెల్, మురళి, అనిల్ తదితరులు ఉన్నారు...



## అట్టహాసంగా బత్తుల మల్లేష్ గౌడ్ పుట్టినరోజు వేడుకలు

చిట్యాల వార్తా మిర్రర్: చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలో కాంగ్రెస్ నాయకులు, మాజీ ఎంపీ మధు యాష్కి యువసేన రాష్ట్ర అధ్యక్షులు బత్తుల మల్లేష్ గౌడ్ పుట్టినరోజు వేడుకలని శనివారం రోజు ఘనంగా నిర్వహించడం జరిగింది. యువసేన సభ్యులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ మధుయాష్కి గౌడ్ యువసేన ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నాం అలాగే కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడం కోసం అందరం కలిసికట్టుగా పనిచేస్తామని అన్నారు. నా పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసిన అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అన్నారు.

# ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పాలన

**ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీలోకి వలసలు**

**బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్**



చందంపేట డిసెంబర్ 29 వార్త మిర్రర్ : ప్రజా సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ సర్కార్ పాలన అందిస్తుంది అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.గురువారం చందంపేట మండలం పోలేపల్లి గ్రామానికి చెందిన పలువురు ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన నాయకులకు ఎమ్మెల్యే. రవీంద్ర కుమార్ గారు పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమం దేశమంతా అందించాలనే సంకల్పంతో సీఎం కేసీఆర్ ముందుకు సాగుతున్నారు అని అన్నారు. ప్రతి బీఆర్ఎస్ కార్యకర్తకు పార్టీ నిరంతరం అండగా తోడుగా ఉంటుందన్నారు. సర్కారు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని ఆయన అన్నారు.టీఆర్ఎస్ పార్టీలో రూ.100 చెల్లించి క్రియాశీలక సభ్యత్వం పొంది మృతిచెందిన కార్యకర్త కుటుంబానికి రూ.2 లక్షల బీమా చెక్కును అందజేస్తున్నామని అన్నారు. సభ్యత్వాల నమోదులో రాష్ట్రంలోనే అగ్రస్థానంలో టీఆర్ఎస్ పార్టీ ఉన్నదని అన్నారు. ప్రతీ పల్లెకు పక్కా రోడ్డును నిర్మించాలనే సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తున్నదని అన్నారు. గ్రామాల్లోనూ మెరుగైన వైద్యసేవలు అందుతున్నాయని అన్నారు. రైతులకు పంట పెట్టుబడిసాయం చేయాలనే ధృఢ సంకల్పంతో రైతు బంధు, రైతు బీమా వంటి చారిత్రాత్మక పథకాలను సీఎం కేసీఆర్ రూపకల్పన చేశారని అన్నారు. ఈ రెండు పథకాలు దేశానికే దిక్సూచిగా మారాయని అన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సలహాదారుడు రమావత్ మోహన్ కృష్ణ, రైతు బంధు అధ్యక్షుడు బోయపల్లి శ్రీనివాస్ గౌడ్,మాజీ ఎంపీపీ ఏర్పుల గోవింద్ యాదవ్,కేతవత్ శంకర్,నగిళ్ళ మహేష్, శోభన్ నాయక్,బొద్దికురా మహాలక్ష్మయ్య,తదితరులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమానికి ప్రభుత్వ ప్రాధాన్యం

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే చల్లా



పరకాల : వార్త మిర్రర్ : ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరంగా మారిందని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. పరకాల నియోజకవర్గంలోని పరకాల మున్సిపాలిటీ, పరకాల, నడికూడ, ఆత్మకూర్,దామెర, సంగెం, గీసుగోండ మండలాలతో పాటు, గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ 15,16 డివిజన్ల పరిధిలోని 47 మంది సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు రూ. 14, 13,000 చెక్కులను హనుమకొండలోని తన నివాసంలో అందజేశారు. ఎమ్మెల్యే ధర్మారెడ్డి మాట్లాడుతూ. పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం ఎంతో కృషి చేస్తున్నదన్నారు. వేలాది మంది మధ్య తరగతి ప్రజలకు సీఎం సహాయనిధి ద్వారా ఆర్థిక చేయూతనందించడం జరుగుతుంది.సీఎం రిలీఫ్ ఫండ్ పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల వారికి అందజేస్తున్నాం.పేదరికంతో బాధపడుతూ అనారోగ్యాలకు గురవుతున్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి పూర్తి విశ్వాసం కల్పిస్తుందని, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సీఎం కేసీఆర్ అహర్నిషలు కృషి చేస్తున్నారని , వారి బాగోగులే లక్ష్యంగా ముందుకు సాగుతుంది. నియోజకవర్గంలో ఎందరో అభాగ్యులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఆసరాగా నిలిచి బతుకుపై భరోసానిచ్చిందన్నారు. మండల ముఖ్య నాయకులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## ద్వారక బాలాజీ సభ్యులు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా: చిగురింత నరసింహ రెడ్డి

రంగారెడ్డి రూరల్... వార్త మిర్రర్ : ఈరోజు బడంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని 14వ వార్డుకు సంబంధించిన ద్వారక బాలాజీ సభ్యులు తమ సమస్యలను బడంగ్పేట్ నగర పంచాయతీ మాజీ వైస్ చైర్మన్ మరియు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిగురింత నరసింహ రెడ్డి కి వారి సమస్యలు తెలపడం జరిగింది అతి త్వరలో సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు దానికి కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు.



## నార్కెట్ పల్లి ఓసిటిఎల్ గెస్ట్‌హౌస్‌కు వచ్చిన కేరళ సీఎం విజయన్

యాదాద్రి వార్త మిర్రర్ : ఖమ్మంలో జరుగుతున్న వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభకు రోడ్డు మార్గంలో వెళ్తున్న కేరళ సీఎం విజయన్ మార్గమధ్యలో నార్కెట్ పల్లి లోని ఓసి టిఎల్ అతిథి గృహంలో ఆగారు సీఎం విజయన్ కు జిల్లా ఎస్పీ రేమ రాజేశ్వరి మరియు నల్లగొండ ఆర్డిఓ జయచంద్ర రెడ్డి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు అనంతరం పోలీసు గౌరవ వందనం స్వీకరించారు



## అయ్యప్ప స్వామి మహా పడిపూజ లో తీగల కృష్ణారెడ్డి

రంగారెడ్డి రూరల్... వార్త మిర్రర్ : మహేశ్వరం మండలం తుమ్మలూరు గ్రామం మహేశ్వరం నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మద్ది కరుణాకర్ రెడ్డి మరియు కందుకూరు మండలం బాచుపల్లి గ్రామంలో బాల మల్లేష్ యాదవ్ నిర్వహించిన శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ లో పాల్గొని ఆ స్వామివారి ఆశీస్సులు తీసుకున్న మహేశ్వరం మాజీ శాసనసభ సభ్యులు తీగల కృష్ణారెడ్డి

## మాజీ మేయర్ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి మహా పడిపూజ



కాప్రా,వార్త మిర్రర్,డిసెంబర్29:నగర మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి ఏడు గంటలకు చర్లపల్లి చౌరస్తాలోని సిరి గార్డెన్లో శ్రీ శ్రీ శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ నిర్వహిస్తున్నామని చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ తెలిపారు.శ్రీ పుష్పగిరి శారద లక్ష్మీనృసింహస్వామి దివ్య ఆశీస్సులతో శివ కార్తీక్ అర్చక బృందం పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారని ఆమె తెలిపారు.జంగి రెడ్డి గురుస్వామి ఆధ్వర్యంలో భజన కార్యక్రమం కొనసాగుతుందని, నియోజకవర్గం స్థాయిలో నిర్వహిస్తున్న అయ్యప్ప స్వామి మహా పడిపూజకు అయ్యప్ప స్వాములు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మహా పడిపూజను విజయవంతం చేసి తీర్థ ప్రసాదాలను స్వీకరించి స్వామివారి కరుణ,కృపాకటాక్షములను పొందవలసిందిగా స్థానిక కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ విజ్ఞప్తి చేశారు.



## బాల్ రెడ్డి అంతక్రియలో పాల్గొన్న మాజీ ఎంపీటీసీ

కీసర,వార్త మిర్రర్,డిసెంబర్29:కీసర గ్రామ రైతు సింగిరెడ్డి బాల్ రెడ్డి అనారోగ్యంతో గురువారం మృతి చెందారు.బాల్ రెడ్డి మృతి పట్ల కీసర మాజీ ఎంపీటీసీ బెల్దే రమేష్ గుప్తా శ్రద్ధాంజలి ఘటించి సంతాపం వ్యక్తం చేశారు.వారి కుటుంబం సభ్యులకు 5వేల రూపాయలు ఆర్థిక సహాయం అంద చేశారు.ఈ కార్యక్రమంలో సింగల్ విండో మాజీ చైర్మన్ గుర్రం లక్ష్మ రెడ్డి, గుర్రం జంగారెడ్డి,కీసర మండల టిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు మొర రవికాంత్,నల్ల కృష్ణ రెడ్డి,సింగిరెడ్డి రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## జర్నలిస్ట్ పిల్లలకు స్కూల్ లో 50% శాతం రాయితీ కల్పించాలని కలెక్టర్ కు వినతి.

వార్త మిర్రర్ ప్రతినిధి కోరుట్ల 29 : జగిత్యాల జిల్లాలోని వర్కింగ్ జర్నలిస్టు పిల్లలకు ప్రైవేటు స్కూల్ ఫీజ్ లో 50% రాయితీ కల్పించాలని జిల్లా కలెక్టర్ గుగులోత్ రవికి TUWJ H-143 (IJU) యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగుల రాంగోపాల్, TUWJ H-143 జిల్లా అధ్యక్షుడు శికారి రామకృష్ణ, ఎలాక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు దొమ్మాటి అంజుగౌడ్, ప్రింట్ మీడియా ప్రధాన కార్యదర్శి సందుపట్ల రాజేశం, ఎలాక్ట్రానిక్ మీడియా ప్రధాన కార్యదర్శి వోద్యాటి ప్రవీణ్, కోరుట్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ముక్కెర చంద్రశేఖర్ లు గురువారం వినతి అందజేశారు, జిల్లా వ్యాప్తంగా ఉన్న వర్కింగ్ జర్నలిస్టులకు అక్రిడేషన్, లేకా సంస్త ఐడీ కార్డు ఉన్నసరే యాభైశాతం స్కూల్ ఫీజులో రాయితీ ఇవ్వాలని విజ్ఞప్తి చేసారు



## మహాసభలకు బయలుదేరిన చిట్యాల మండలం నాయకులు

చిట్యాల వార్తా మిర్రర్: ఖమ్మంలో జరుగు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర 3వ మహాసభలకు బయలుదేరిన చిట్యాల మండలం నాయకులు. ఈరోజు ఖమ్మం లో జరుగు బహిరంగ సభకు బయలుదేరుతున్న వారికి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ విధానాల వల్ల వ్యవసాయ రంగం సంక్షోభంలో ఉందని కూలీలకు పని దొరకడం లేదని ఉపాధిహామీ చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్రలు చేస్తున్నారని అధిగనిధులు కేటాయించకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని విమర్శించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలపై మహాసభలో ఉద్యమ కార్యచరణ రూపొందించుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు అవిశెట్టి శంకరయ్య, జిట్టా సరోజ, అరూరి శ్రీనివాస్, కత్తుల లింగస్వామి, రుద్రారపు పెద్దలు, మెట్టు పరమేష్, కల్లూరు కుమారస్వామి, జిట్ట స్వామి, మందుల యాదయ్య, మహేశ్వరం జ్యోతి, కందుల అనిత, ఆమనగంటి నాగమ్మ తదితరులు పాల్గొన్నారు.



## బిగ్ బకెట్ బిర్యానీ సెంటర్‌ను ప్రారంభించిన ముద్దగౌని లక్ష్మీప్రసన్న రామ్మోహన్‌గౌడ్

రంగారెడ్డి రూరల్... వార్తమిర్రర్ : బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మీప్రసన్న రామ్మోహన్ గౌడ్ హస్తినాపురం జడ్పీ రోడ్ లోని బిగ్ బకెట్ బిర్యానీ సెంటర్ ను లాంచనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో నిర్వాహకులు నవీన్ సాయి కుమార్ టీచర్స్ కాలని ఫేజ్-3 అద్యక్షులు సాయి రెడ్డి శివ గౌడ్ వెంకట్ రెడ్డి తదితరులున్నారు.




## ఒయాసిస్ ది కేఫ్ ను ప్రారంభించిన లక్ష్మీ ప్రసన్న రామ్మోహన్ గౌడ్

రంగారెడ్డి రూరల్... వార్త మిర్రర్ : బి ఎన్ రెడ్డి నగర్ మెయిన్ రోడ్డు లో నిర్వాహకులు శ్రీధర్ నూతనంగా ఏర్పాటు చేసిన ఒయాసిస్ ది కేఫ్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి బి ఎన్ రెడ్డి నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మీ ప్రసన్న రామ్మోహన్ గౌడ్ ముఖ్య అతిథిగా విచ్చేసి కేఫ్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు

## మధ్యాహ్న భోజన కార్మికుల వేతనాలు పెంచాలి: ఎండి నబి

భూపాలపల్లి : వార్త మిర్రర్ : మధ్యాహ్న భోజన కార్మికులకు వేతనాలు పెంచాలని నల్ల బ్యాడ్జితో నిరసన వ్యక్తం చేయడం జరిగింది. మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరిం చాలని తెలంగాణ మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్య దర్శి ఎండి నబి ఆధ్వర్యంలో మొగుళ్ళపల్లి హై స్కూల్ లో మధ్యాహ్న భోజన కార్మికులు నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్య దర్శి ఎండి నబి మాట్లాడుతూ. గత 20 సంవ త్సరాలుగా పాఠశాలలో పనిచేస్తున్న మధ్యాహ్న భోజన కార్మి కులకు కేవలం 1000 రూపాయలు మాత్రమే అందిస్తూ శ్రమ దోపిడి కి గురి చేస్తున్నారన్నారు.2022 మార్చిలో నిండు అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి కెసిఆర్ 3000/- గౌరవ వేతనం ఇస్తానని ప్రకటించడం జరిగిందని కానీ ఇంతవరకు అమలు కాలేదన్నారు. అంతేకాకుండా ప్రస్తుతం ఉన్న మార్కెట్ రేటుకు అనుకూలంగా మెస్ చార్జీలు పెంచాలన్నారు. అదేవిధంగా కోడిగ్రుడ్లని ప్రభుత్వమే ఉచితంగా సరఫరా చేయాలనీ, గ్యాస్ పోయిలు ఇవ్వాలని మరియు ప్రతి స్కూల్ లో నీటి సదుపాయం కల్పించాలని డిమాండ్ చేసారు. ఈ సమస్యలపై జనవరి 3న జిల్లా కలెక్టరేట్ ముట్టడి జనవరి 18 న హైదరాబాద్ ఇందిరా పార్క్ దగ్గర ధర్నా ఉంటుందని దాన్ని విజయవంతం చేయాలనీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో, మధ్యాహ్న భోజన వంట కార్మికులు నీరటి రాజమ్మ , అన్నారపు భద్రమ్మ, పాల్గొన్నారు.





## శ్రీకృష్ణ విగ్రహాలను అపహరించిన దుండగులను వెంటనే శిక్షించాలి

### బీజేపీ పట్టణ అధ్యక్షులు గుండాల అంజయ్య

దేవరకొండ డిసెంబర్ 29 వార్త మిర్రర్ : దేవరకొండ పట్టణం తాటికోల్ రోడ్డు లో అన్నం కుంట దగ్గర ఉన్నటువంటి శ్రీకృష్ణ దేవాలయంలోని దేవుని విగ్రహాలను 15 రోజుల క్రితం గుర్తుతెలియని దుండగులు ద్వ%శీ%సం చేసి విగ్రహాలను దొంగిలించారు..ఈ విషయంపై ఇప్పటివరకు పోలీస్ స్టేషన్లో అనేకమార్లు కంప్లైట్ ఇచ్చినా కూడా పోలీసులు, అధికారులు పట్టించుకోలేదుఅని హిందూ సంఘాలు,బిజెపి నాయకుల, వాపోతున్నారు.. ఈ విషయంపై భారతీయ జనతా పార్టీ టౌన్ అధ్యక్షులు గుండాల అంజయ్య మాట్లాడుతూ దుండగులను తక్షణమే అరెస్ట్ చేసి చట్టరీత్యా చర్య తీసుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు..ఈ విషయం పై తక్షణమే స్పందించి పోలీసులను అధికారులను ఇట్టి విషయంపై ఆగ్రహించగా పోలీసులు దుండగులను వెంటనే పట్టుకొని కఠినమైన చర్య తీసుకుంటామని స్పష్టమైన హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఆర్ఎస్ఎస్ తాటిశెట్టి సుదర్శన్,కటకం ప్రవీణ్, మల్లేష్ నాయక్,ఎర్ర బిక్షపతి, సైదులు, తదితరులు పాల్గొన్నారు..



## మాడుగుల మండలంలో కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

మాడుగుల వార్తా మిర్రర్ న్యూస్ డిసెంబర్ 29 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం మాడుగుల మండలం రైతు వేదిక భవన్లో మండలంలోని వివిధ గ్రామాలకు సంబంధించిన 34 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ఈ కార్యక్రమంలో మండల గ్రామాల ప్రజా ప్రతినిధులు పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు

## ఐలయ్య మృతిదేహానికి నివాళులు అర్పించిన: ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు సంగి. రవి

టేకుమట్ల : వార్త మిర్రర్ : టేకుమాట్ల మండలంలోని మందలోరిపల్లి గ్రామనికి చెందిన ఉప సర్పంచ్ చంద్రగిరి సంపత్ తండ్రి చంద్రగిరి ఐలయ్య మరణించారు. కాగా ఈ విషయం తెలుసుకున్న ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు సంగి రవి గురువారం చంద్రగిరి ఐలయ్య మృతి దేహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం శివయాత్రలో పాల్గొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దుబ్యాల సర్పంచ్ బిళ్ళకంటి ఉమేందర్రావు, మందాలోరిపల్లి సర్పంచ్ కటుకూరి నరసింహారెడ్డి, దుబ్యాల ఎంపిటిసి బిక్కినేని సంపత్ రావు, కనుగుల. లక్ష్మణ్, సొల్లుటి రాజు, సొల్లుటి కొమురయ్య, తదితరులు పాల్గొన్నారు.



## 3 కోట్ల 17 లక్షల 30 వేల రూపాయలు వ్యయంతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన సుధీర్‌రెడ్డి

రంగారెడ్డి రూరల్... వార్త మిర్రర్ : వనస్థలిపురం డివిజన్ పరిధిలో దాదాపుగా 3 కోట్ల 17 లక్షల 30 వేల రూపాయలు వ్యయంతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. దానిలో భాగంగా క్రిస్టియన్ కాలనీ నందు దాదాపు 2 కోట్ల 75 లక్షల రూపాయల వ్యయంతో స్ట్రామ్ వాటర్ డ్రైన్స్ పనులకు మరియు కృష్ణ నగర్ కాలనీ 42.30 లక్షల రూపాయల వ్యయంతో సీ.సీ.రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని ప్రధాన సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కారం చేయడం జరుగుతుందని అన్నారు. నియోజకవర్గ అబివృద్దే తన లక్ష్యం అని తెలిపారు. పనులు వెంటనే ప్రారంభించడం జరుగుతుంది అని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ వెంకటేశ్వర రెడ్డి మాజీ కార్పొరేటర్ జిట్టా రాజశేఖర్ రెడ్డి డివిజన్ తెరాస పార్టీ అధ్యక్షులు చింతల రవికుమార్ గుప్తా సీనియర్ నాయకులు లగ్గోని శ్రీధర్ గౌడ్ సంజయ్ కుమార్ మధు గౌడ్ ఖైసర్ చాపల శ్రీనివాస్ లత ఆనంద్ రాజ్ పద్మ పి.వీ.నర్సింహా రావు మరియు కాలనీవాసులు సీనియర్ నాయకులు డివిజన్ కమిటీ సభ్యులు ఉద్యమకారులు కార్యకర్తలు మహిళలు పార్టీ అభిమానులు పాల్గొన్నారు.



## చలో ప్రగతి భవన్ ముట్టడికి పిలుపునిచ్చిన చందు నాయక్ ముందస్తు అరెస్ట్

దేవరకొండ డిసెంబర్ 29 వార్త మిర్రర్ : సద్గురు సేవలాల్ మహారాజ్ పుట్టినరోజు (జయంతి) ఫిబ్రవరి 15 సెలవుదినంగా ప్రకటించాలని, గిరిజన బంధు ఏర్పాటు చేయాలని లంబాడి హక్కుల పోరాట సమితి గిరిజన విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో డిసెంబర్ 30 తేదీన చలో ప్రగతి భవన్ ముట్టడి కార్యక్రమానికి పిలుపునివ్వడంతో దేవరకొండ నియోజకవర్గంలో సేవాలాల్ బంజారా సంఘం విద్యార్థి విభాగ రాష్ట్ర అధ్యక్షుడు.. జె.ఎస్.పి చందు నాయక్ గురువారం రాత్రి ముందస్తుగా దేవరకొండ పోలీసు అధికారులు ముందస్తుగా అరెస్టు చేశారు..ఈ సందర్భంగా చందు నాయక్ మాట్లాడుతూ...అరెస్టులతో మా ఉద్యమం ఎవరు ఆపలేరని,సేవాలాల్ జయంతి సెలవు దినం ప్రకటించేంతవరకు ఈ ఉద్యమం కొనసాగుతుందని ఆయన తెలిపారు. గిరిజన బంధు ఏర్పాటు చేసేంతవరకు మా ఉద్యమం ఆగదని ఈ ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నామని అన్నారు.





## దేవరకొండ 9వ వార్డులో వేగంగా సీసీ రోడ్ల నిర్మాణం

దేవరకొండ డిసెంబర్ 29 వార్త మిర్రర్ : దేవరకొండ పట్టణంలో సిసి రోడ్ల నిర్మాణం వేగవంతంగా జరుగుతుంది. పట్టణంలోని హనుమాన్ నగర్ 9వ వార్డ్ లో సిసి రోడ్ల నిర్మాణం అత్యంత వేగంగా వేస్తున్నారు.. నిర్మాణ పనులను 9వ వార్డు కౌన్సిలర్ హనుమంతు వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో కాలనీలో దగ్గరుండి సి సి రోడ్లు వేయిస్తున్నారు.. వీటిలో భాగంగా గత మూడు రోజులుగా కాలనీలోనే పొట్టు ముద్దు పద్మ ఇంటి నుండి సాంబయ్య ఇంటి వరకు, గంట సునీత ఇంటి నుండి గండయ్య ఇంటి వరకు, రజనీకాంత్ ఇంటి నుండి బిక్షమయ్య ఇంటి వరకు చెన్నయ్య ఇంటి నుండి బ్రహ్మాచారి ఇంటి వరకు అత్యంత వేగంగా మూడు రోజుల్లో నే 4 సీసీ రోడ్లు విజయవంతంగా పూర్తి చేశారని 9 వ వార్డు కౌన్సిలర్ హనుమంతు వెంకటేష్ గౌడ్ తెలియజేశారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

చౌటుప్పల్, వార్త మిర్రర్ : చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో లబ్దిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మునుగోడు ఎమ్మెల్యే ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజల పక్షానే ఉంటుందన్నారు. ఈ తెలంగాణ ప్రభుత్వంలోనే ప్రజలందరికీ న్యాయం జరుగుతుందని అన్నారు.కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమపథకాలు దేశానికే ఆదర్శమన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గిర్కాటి నిరంజన్ గౌడ్, మార్కెట్ యార్డ్ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్ బాబా షరీఫ్, కౌన్సిలర్ కొరగోని లింగస్వామి, చింతల దామోదర్ రెడ్డి, ఢిల్లీ మాధవరెడ్డి, ఆరుట్ల లింగస్వామి, జిల్లా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు,





## హాట్ డీల్ : రూ . 50,000లోపే ఐఫోన్ 13 సొంతం చేసుకోవచ్చు..ఎలాగంటే

విజయ్ సేల్స్ యాపిల్ ప్రోడక్ట్స్‌పై స్పెషల్ సేల్‌తో ముందుకొచ్చింది. డిసెంబర్ 31 వరకూ కొనసాగే ఈ స్పెషల్ సేల్‌లో యాపిల్ ప్రోడక్ట్స్‌పై రిటైల్ స్టోర్ భారీ ఆఫర్లు, హాట్ డీల్స్‌ను అందిస్తోంది. పాత ఫోన్ ఎక్స్ఛేంజ్‌పై యాపిల్ ఐఫోన్ 13ను సొంతం చేసుకోవాలనుకునే వారికి ఇదే సరైన అవకాశమని కంపెనీ పేర్కొంది.ఐఫోన్ 13 పాత మోడల్ అయినా రూ . 60,000లోపే ఈ హాట్ డివైజ్‌ను విజయ్ సేల్స్ స్పెషల్ సేల్‌లో దక్కించుకోవచ్చు. ఏ15 చిప్‌తో కూడిన ఐఫోన్ 13 సిరీస్ ఇప్పటికీ ఇతర అండ్రాయిడ్ ఫోన్లతో పోలిస్తే వేగవంతమైన పెర్ఫామెన్స్ అందిస్తోంది. రూ. 69,900 విలువైన ఐఫోన్ 13ను విజయ్ సేల్స్‌లో రూ .65,900కు ఆఫర్ చేస్తున్నారు. ఆపై హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ కార్డు ఉంటే రూ. 3000 ఇన్‌స్టంట్ క్యాష్‌బ్యాక్ లభిస్తుంది. దీంతోపాటు మీవద్ద ఐఫోన్ 11 ఉంటే ఐఫోన్ 13పై మీరు రూ .15,000 వరకూ తగ్గింపు పొందుతారు.ఆఫర్లు, క్యాష్‌బ్యాక్ అనంతరం వినియోగదారులు రూ .48,900కే ఐఫోన్ 13ను దక్కించుకోవచ్చు. ఐఫోన్ 13 6.1 ఇంచ్ సూపర్ రెటీనా ఎక్స్‌డీఆర్ ఓఎల్ఈడీ డిస్‌ప్లేతో, ఏ15 బయోనిక్ 5ఎంఎం హెక్సా కోర్ ప్రాసెసర్‌ను కలిగి ఉంది. ఐఓఎస్ 15 అవుటాఫ్‌ది బాక్స్ ఓఎస్‌పై ఈ స్మార్ట్‌ఫోన్ రన్ అవుతుంది. ఇక ఐఫోన్ 13 12 ఎంపీ మెయిన్ కెమెరా, 12 ఎంపీ అల్ట్రా వైడ్ లెన్స్‌తో పాటు ముందు భాగంలో సెల్ఫీలు, వీడియో కాల్స్ కోసం 12 ఎంపీ లెన్స్‌ను కలిగిఉంది.



## ఘనంగా అనంత్ అంబానీ, రాధికా మర్చంట్‌ల నిశ్చితార్థ వేడుక

రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముకేశ్ అంబానీ ఇంట మరోసారి పెళ్లి భాజాలు మోగనున్నాయి. ముకేశ్, నీతా అంబానీల చిన్నకుమారుడు అనంత్ అంబానీ నిశ్చితార్థం రాధిక మర్చంట్‌తో గురువారం అంగరంగ వైభవంగా జరిగింది. రాజస్థాన్‌లోని శ్రీనాథ్‌జీ ఆలయంలో వీరి వివాహం వేడుకను నిర్వహించారు.'ఎన్‌కోర్ హెల్త్‌కేర్' సంస్థ సీఈఓ విరెన్ మర్చంట్-శైలజా మర్చంట్‌ల కుమార్తెనే రాధిక. మర్చంట్ కుటుంబానికి, అంబానీ కుటుంబంతో స్నేహపూర్వక సంబంధాలున్నాయి. ఇదే అనంత్ అంబానీ, రాధికా మర్చంట్‌ల మధ్య ప్రేమకు దారితీసింది. అంబానీ ఇంట జరిగే ప్రతి కార్యక్రమంలోనూ రాధిక పాల్గొంటూ అందరి దృష్టినీ ఆకర్షించేది. ఎన్నో ఏళ్లుగా ప్రేమలో ఉన్న వీరు చివరకు వివాహ బంధంతో ఒక్కటికాబోతున్నారు.రాధిక.. న్యూయార్క్ యూనివర్సిటీలో పాలిటిక్స్, ఎకనమిక్స్ విభాగాల్లో డిగ్రీ పూర్తిచేసింది. రాధికకు శాస్త్రీయ నృత్యం అంటే చిన్న వయసు నుంచే ఇష్టం. ఈ మక్కువతోనే ప్రముఖ డ్యాన్సర్ భావనా థాకర్ వద్ద భరతనాట్యంలో శిక్షణ తీసుకుంది. ఇటీవలే శిక్షణ పూర్తిచేసుకున్న రాధికకు.. కాబోయే అత్తమామలు ముకేశ్-నీతాలు జియో వరల్డ్ సెంటర్‌లో ఘనంగా 'అరంగేట్రం' కార్యక్రమం ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమానికి అంబానీ, మర్చంట్ కుటుంబాలతో పాటు.. దేశవ్యాప్తంగా పలు రాజకీయ, సినీ, వ్యాపార ప్రముఖులు హాజరయ్యారు.

## కొచ్చర్ దంపతులు, వీడియోకాన్ ఛైర్మన్‌కు జుడీషియల్ కస్టడీ విధించిన సీబీఐ కోర్టు



వీడియోకాన్ రుణ వ్యవహారంలో అరెస్టైన ఐసీఐసీఐ బ్యాంక్ మాజీ సీఈవో చందా కొచ్చర్, ఆమె భర్త దీపక్ కొచ్చర్, వీడియోకాన్ ఛైర్మన్ వేణుగోపాల్ ధూత్‌కు ముంబయి సీబీఐ స్పెషల్ కోర్టు జుడీషియల్ కస్టడీకి అనుమతిస్తూ ఆదేశాలు జారీ చేసింది. కేసు విచారణ నిమిత్తం వారిని 14 రోజులు జుడీషియల్ కస్టడీకి కోర్టు అనుమతించింది.చందా కొచ్చర్ సీఈవోగా ఉన్నప్పుడు ఐసీఐసీఐ బ్యాంకు నుంచి వీడియోకాన్ కంపెనీ రూ.3,200 కోట్లకుపైగా లోన్ తీసుకుంది. ఈ లోన్ మంజూరు సమయంలో చందా కొచ్చర్, ఆమె భర్త దీపక్ కొచ్చర్ అక్రమాలకు పాల్పడినట్లు ఆరోపణలున్నాయి. దీంతో వీరిద్దరినీ ఈనెల 23న సీబీఐ అరెస్టు చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో వీరికి పలుమార్లు రిమాండ్ విధించిన సీబీఐ కోర్టు.. తాజాగా విచారణ నిమిత్తం వారిని జుడీషియల్ కస్టడీకి అనుమతించింది.

## రతన్ టాటాకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కేటీఆర్



టాటా గ్రూప్ చైర్మన్, భారతీయ పారిశ్రామిక దిగ్గజాల్లో ఒకరైన రతన్ టాటా జన్మదినం ఈ రోజు. ఈ సందర్భంగా రతన్ టాటాకు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ ట్వీట్ చేశారు. పలు సందర్భాల్లో రతన్ టాటాతో కొంత సమయం గడిపే అదృష్టం తనకు కలిగిందన్నారు. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సాహించడం, వినయం, హాస్యచతురత ఆయనలో కనిపిస్తాయని కేటీఆర్ తన ట్వీట్‌లో పేర్కొన్నారు. ఇవన్నీ తనకు స్ఫూర్తినిస్తాయని కేటీఆర్ చెప్పారు.

# రైతును రాజును చేయడమే సీఎం కేసీఆర్ లక్ష్యం

### మునుగోడు ఎమ్మెల్యే కుసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి



చౌటుప్పల్ వార్త మిర్రర్: రాష్ట్రంలోని రైతులను రాజులుగా చేయడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి కేసీఆర్ దేశంలో ఎక్కడా లేని రైతు సంక్షేమ పథకాలను రాష్ట్రంలో అమలు చేస్తున్నారని మునుగోడు ఎమ్మెల్యే కుసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణలో 41 లక్షలతో నిర్మించిన కమర్షియల్ కాంప్లెక్స్ ను, కోటి 72 లక్షల నిధులతో కవర్ షెడ్ నిర్మాణానికి గురువారం మునుగోడు నియోజక వర్గం శాసన సభ్యులు కుసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి శంకుస్థాపన చేశారు .ఈ సందర్భంగా ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ మునుగోడు ప్రజలు సరైన సమయంలో సమర్థవంతమైన నిర్ణయం తీసుకున్నందుకు మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా రానున్న మూడు నెలల్లో 400 కోట్ల రూపాయల నిధులతో అభివృద్ధి శేరవేగంగా జరగబోతుందని పేర్కొన్నారు.కొట్లాడి సంపాదించుకున్న ప్రత్యేక తెలంగాణలో సీఎం కేసీఆర్ ముందు చూపుతో వేసుకున్న ప్రణాళిక పథకాల ద్వారా బంగారు తెలంగాణగా రూపుదిద్దుకుంటున్నామని, ఇందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా వ్యవసాయ మార్కెట్లలో రైతులు తెచ్చిన ధాన్యం వర్షానికి తడవకుండా ఉండేవిధంగా కవర్ షెడ్లను ఏర్పాటు చేసుకుంటున్నామని తెలిపారు.అలాగే చౌటుప్పల్ మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.జనవరి 3న ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా 5 పడకల డయాలసిస్ సెంటర్ ను ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు చేతుల మీదుగా ప్రారంభిస్తున్నామని తెలిపారు.ఈ అవకాశాన్ని పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మెన్ వెన్ రెడ్డి రాజు,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి,సర్పంచులు,కౌన్సిలర్ లు ,వ్యవసాయ అధికారులు,తదితర పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆడెపు సురేష్ జన్మదిన వేడుకలు



చౌటుప్పల్, వార్త మిర్రర్ : బీ ఆర్ ఎస్ పార్టీ నారాయణపూర్ మండల యువజన సంఘం అధ్యక్షులు ఆడెపు సురేష్ కుమార్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో మునుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి సమక్షంలో కేక్ కట్ చేశారు.కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భరంగా కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ భవిష్యత్తులో అనేక ఉన్నతపదవులు చేపట్టాలని,సమాజ సేవ చేస్తూ యువతకు ఆదర్శంగా నిలవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బయ్య రమేష్,బట్టు విజయ్,కొత్త నర్సింహ,మంచాల బాలరాజు,రాజుశ్రీనివాస్,చౌటుప్పల్ మండల నాయకులు పాల్గొన్నారు.

# కొత్త వసంతంలో బ్యాంకులకు సెలవులు ఎన్నో తెలుసా




2023 ఎ% ప్రస్తుతం ప్రతి ఒక్కరూ బ్యాంకు ఖాతాలు కలిగి ఉన్నారు. డిజిటల్ లావాదేవీల యుగంలోనూ వివిధ బ్యాంకుల ఖాతాదారులు ఆఫ్ లైన్ సేవలు పొందాలంటే తమ ఖాతా ఉన్న బ్యాంకు శాఖకు వెళ్లాల్సిందే. గతంలో ఏ లావాదేవీ నిర్వహించాలన్నా బ్యాంకుకు వెళితేనే పనులు పూర్తయ్యేవి. ఇప్పుడు టెక్నాలజీ అందుబాటులోకి వచ్చాక మొబైల్ ఫోన్‌లోనో, ల్యాప్ టాప్‌లోనో, డెస్క్ టాప్ కంప్యూటర్‌లోనో క్షణాల్లో అన్ని రకాల ఆర్థిక లావాదేవీలు కంప్లీట్ అవుతున్నాయి. మొబైల్ ఫోన్ లేదా కంప్యూటర్ ద్వారా ఆన్ లైన్ ట్రాన్సాక్షన్లు నిర్వహిస్తున్నప్పుడు మొబైల్ ఫోన్‌కు వచ్చే ఓటీపీతో లావాదేవీ పూర్తి చేసేయొచ్చు.ఖాతా తెరవడం మొదలు నగదు ఇతరులకు ట్రాన్స్ ఫర్ చేయాలన్నా మొబైల్ ఫోన్లలోనే ప్రతి ఒక్కరూ పనులు పూర్తి చేస్తున్నారు. ఏదైనా అత్యవసర పరిస్థితుల్లో బంగారం తాకట్టు పెట్టి రుణం తీసుకోవాలనుకున్నా, లాకర్‌లో వస్తువులు దాచుకోవాలన్నా కస్టమర్లు బ్యాంకు శాఖలకు వెళ్లాల్సిందే. ప్రస్తుత పరుగుల యుగంలో ఏ పని చేయాలన్నా ముందస్తు ప్లాన్ తప్పనిసరి అంటున్నారు.దాదాపు బ్యాంకులన్నీ సెలవు దినాల్లోనూ ఆర్థికేతర ట్రాన్సాక్షన్స్ ఆన్ లైన్‌లో నిర్వహించుకోవడానికి వెసులుబాటు కలిగిస్తున్నాయి. వీటికి తోడు నేషనల్ ఎలక్ట్రానిక్ ఫండ్ ట్రాన్స్ ఫర్ (నెఫ్ట్), ఎలక్ట్రానిక్ క్లియరింగ్ సిస్టమ్ (ఈసీఎస్), రియల్ టైం గ్రాస్ సెటిల్మెంట్ (ఆర్టీజీఎస్), ఇమిడియెట్ పేమెంట్ సర్వీస్ (ఐఎంపీఎస్) వంటి ఆన్ లైన్ సేవలు లభిస్తున్నాయి.ప్రతి నెలలోనూ బ్యాంకులకు సెలవులు ఉంటాయి. ఆయా సెలవులు చెక్ చేసుకోకుండా బ్యాంకుకు వెళితే, సెలవు అని తెలిస్తే నీరసపడాల్సి రావచ్చు. కనుక బ్యాంకుల సెలవులు, పని రోజుల గురించి ముందే తెలుసుకుని ప్లాన్ చేసుకుంటే తేలిగ్గా ఉంటుంది.సుదీర్ఘంగా సెలవులు ఉంటే, ఆన్ లైన్‌లో పనులు చక్కబెట్టుకుంటున్నా.. ఏటీఎంల్లో నగదు కొరత ఏర్పడతుంది. బ్యాంకులకు సెలవులు ఉన్నా ఇప్పుడు నెట్ బ్యాంకింగ్, మొబైల్ బ్యాంకింగ్, యూపీఐ సేవలు అందుబాటులో ఉండటంతో పెద్ద తేడా ఉండట్లేదు.మరో రెండు రోజుల్లో కొత్త వసంతం ప్రారంభం కాబోతున్నది. ఈ నేపథ్యంలో 2023లో పండుగలు, ప్రభుత్వ సెలవు దినాలకు సంబంధించి భారతీయ రిజర్వు బ్యాంక్ (ఆర్బీఐ) జాబితాను విడుదల చేసింది.జనవరి 26న గణతంత్ర దినోత్సవం, ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవం, అక్టోబర్ 2న గాంధీజీ జయంతి సందర్భంగా దేశమంతా బ్యాంకులకు సెలవులు. ఇక ప్రతి నెలా నాలుగు ఆదివారాలు, రెండో శనివారం, నాలుగో శనివారం సెలవు దినాలు. ఒక నెలలో ఐదు శనివారాలు వస్తే.. ఐదో శనివారం బ్యాంకులు పని చేస్తాయి. వీటితోపాటు దేశవ్యాప్తంగా ప్రముఖులు జయంతి, వర్ధంతులకు సెలవులు ఉన్నాయి. ప్రాంతాల వారీగా, రాష్ట్రాల వారీగా ప్రముఖుల జయంతి లేదా వర్ధంతికి సెలవు.మహా శివరాత్రి, హెూలీ, ఉగాది, శ్రీరామ నవమి, రంజాన్, విజయదశమి, దీపావళి, క్రిస్మస్ వంటి పండుగలకు బ్యాంకులకు సెలవు. రాష్ట్రాల వారీ పండుగలకు ఆయా రాష్ట్రాల పరిధిలో సెలవులు ఇస్తారు. రాష్ట్రాల వారీగా పండుగల తేదీల్లోనూ తేడాలు, మార్పులు ఉంటాయి.

# వేతన జీవులకు రిలీఫ్.. ఐటీ లిమిట్ రూ.5లక్షలకు పెంచుతారా




వేతన జీవులకు వచ్చే ఆర్థిక సంవత్సర బడ్జెట్‌లో ఊరట లభిస్తుందా.. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్.. 2023-24 ఆర్థిక సంవత్సర బడ్జెట్‌లో వ్యక్తిగత ఆదాయం పన్ను మినహాయింపు పరిమితి పెంచబోతున్నారా? అంటే అవుననే అంటున్నాయి అధికార వర్గాలు. ఒకవేళ అదే జరిగితే, సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఈ డిమాండ్ కేంద్ర ఆర్థిక మంత్రి సీతారామన్ సాకారం చేసినట్లే. విశ్వసనీయ వర్గాల కథనం ప్రకారం వ్యక్తిగత ఆదాయం పరిమితి రూ.5 లక్షలకు పెంచే యోచనలో కేంద్రం ఉన్నట్లు తెలుస్తున్నది.ఆదాయం పన్ను పరిమితి మినహాయింపులపై వచ్చే ఏడాది ఫిబ్రవరి ఒకటో తేదీన 2023-24 ఆర్థిక సంవత్సర బడ్జెట్ ప్రతిపాదనల్లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తన ప్రతిపాదనలు వెల్లడిస్తారు. అదే జరిగితే ఇప్పుడు అమల్లో ఉన్న రూ.2.5 లక్షల ఆదాయం పరిమితిని రూ.5 లక్షలకు పెంచనున్నట్లు విశ్వసనీయ వర్గాల కథనం.కరోనా మహమ్మారి ప్రభావం.. అటుపై ఆకాశాన్నంటే రీతిలో పైపైకి దూసుకెళ్లిన నిత్యావసర వస్తువుల ధరలు.. వాటిని కట్టడి చేయడానికి ఆర్బీఐ.. కీలక రెపోరేట్.. తదనుగుణంగా బ్యాంకులు కీలక వడ్డీరేట్లు పెంచేశాయి. ఇతర దేశాల్లోనూ సెంట్రల్ బ్యాంకులు వడ్డీరేట్లు పెంచడంతో ఆర్థిక మాంద్యం ముప్పు ముంచుకొస్తున్నది.ఈ తరుణంలో ఆదాయం పన్ను పరిమితి పెంచడం వల్ల వినియోగం పెరిగిపోయి, ఎకానమీ గాడిలో పడుతుందని అధికార వర్గాలు భావిస్తున్నాయి. ఇన్‌కం పరిమితి పెంచడంతో వివిధ రంగాల్లో పెట్టుబడులను ప్రోత్సహించడానికి వెసులుబాటు లభిస్తుంది.ఇప్పటికైతే ప్రతి ఆర్థిక సంవత్సరంలో రూ.2.5 లక్షల్లోపు వ్యక్తిగత ఆదాయంపై ఎటువంటి పన్ను లేదు. రూ.2.5 లక్షల నుంచి రూ.5 లక్షల వరకు ఆదాయంపై ఐదు శాతం వర్తిస్తుంది. మహిళలు, సీనియర్ సిటిజన్ల (60-80 ఏండ్ల లోపు) కు రూ.3 లక్షలు, 80 ఏండ్లు దాటిన వారికి రూ.5 లక్షల వరకు పన్ను మినహాయింపు అమల్లో ఉన్నది.60 ఏండ్ల లోపు.. ప్రత్యేకించి వేతన జీవులు తమ ఆదాయం పన్ను పరిమితి రూ.5 లక్షలకు పెంచాలని ఎంతోకాలంగా డిమాండ్ చేస్తున్నారు. కానీ గత కొన్ని బడ్జెట్లలో వారిని ఆర్థిక మంత్రి నిరాశ పరుస్తూనే ఉన్నారు.అయితే, 2024లో సార్వత్రిక ఎన్నికలు జరుగనున్నాయి. కేంద్రంలోని నరేంద్రమోదీ సర్కార్ పూర్తిస్థాయిలో ప్రవేశపెట్టే చివరి బడ్జెట్ ఇదే కావడం గమనార్హం. ఈ బడ్జెట్ లోనైనా తమ కలను విత్త మంత్రి నిర్మలా సీతారామన్ నెరవేరుస్తారని ఆశాభావంతో ఉన్నారు.

# జొమాటో టాప్ కస్టమర్.. ఏడాదిలో ఏకంగా 3,330 ఆర్డర్లు

బిర్యానీ అంటే ఎవరైనా ఇష్టపడతారు. ఆ వాసనకే కడుపు నిండిపోతోంది. చిన్న పిల్లల నుంచి పెద్ద వాళ్ల వరకు 'బిర్యానీ' అంటే చాలు ఎగబడి తింటారు. మరి అంతటి రుచికరమైన బిర్యానీని మన భారతీయులు ఈ ఏడాది అధికంగా తిన్నారట. భోజన ప్రియుల కోసం ప్రస్తుతం అనేక ఫుడ్ యాప్‌లు అందుబాటులో ఉన్నాయి. దీంతో అవసరమైనప్పుడల్లా ప్రజలు తమకు ఇష్టమైన ఆహారాన్ని ఆర్డర్ చేసుకుని ఆరగించేస్తున్నారు. ఇటీవల స్విగ్గీ.. నిమిషానికి 137 బిర్యానీలు ఆర్డర్ వచ్చినట్లు వెల్లడించిన విషయం తెలిసిందే. తాజాగా జొమాటో సైతం తన వార్షిక నివేదికను విడుదల చేసింది. ఈ యాప్‌లో సైతం ఎక్కువగా బిర్యానీలే ఆర్డర్ వచ్చినట్లు వెల్లడించింది.దీంతో పాటు మరో ఆసక్తికర విషయాన్ని జొమాటో వెల్లడించింది. ఈ యాప్ ద్వారా ఓ వ్యక్తి ఈ ఏడాది(2022)లో అత్యధిక ఆర్డర్లు ఇచ్చి టాప్ కస్టమర్‌గా నిలిచాడు. ఢిల్లీకి చెందిన అంకుర్ ఆహార ప్రియుడు. అతను ఈ ఏడాది జొమాటో యాప్ ద్వారా 3,330 ఆర్డర్లు చేశాడట. అంటే అతడు రోజుకు సగటున 9 ఆర్డర్లు ఇచ్చినట్టు. దీంతో 'ది నేషన్స్ బిగ్గెస్ట్ ఫుడీ..' అంటూ అంకుర్‌ని జొమాటో తన వార్షిక నివేదికలో ప్రస్తావించింది.ఇక డిస్కౌంట్ ప్రోమో కోడ్‌లను ఉపయోగించుకునే విషయంలో పశ్చిమబెంగాల్‌లోని రాయ్‌గంజ్ మొదటి స్థానంలో నిలిచింది. ఇక్కడ 99.7 శాతం కస్టమర్లు డిస్కౌంట్ ప్రోమో కోడ్ తోనే ఈ ఏడాది ఆర్డర్ చేశారు. ముంబయికి చెందిన ఓ కస్టమర్ ప్రోమో కోడ్‌ల ద్వారా ఈ ఏడాది జొమాటో ఆర్డర్లపై రూ.2.43 లక్షలను ఆదా చేసుకున్నాడు. కాగా, జొమాటో యాప్‌లో బిర్యానీ తర్వాత ఎక్కువగా పిజ్జా ఆర్డర్లు వచ్చినట్లు సంస్థ తన నివేదికలో తెలిపింది. ప్రతి నిమిషానికి 139 పిజ్జా ఆర్డర్లు వచ్చినట్లు పేర్కొంది.




Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035 T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035, Editor : B. Sridhar Yadav + 918121529009, RNI.No. APTEL/2013/51038